

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం




మంగళవారం 16-09-2025 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 21 సంచిక : 145 రూ॥ 6.00




# పంతుళ్లకు కొలువు గండం!











చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

# టీచర్లకు టెట్.. ఉద్యోగానికి త్రెట్

## సుప్రీంకోర్టు తీర్పుతో టీచర్లలో అయోమయం

## 2010కి ముందు రిక్రూట్ అయిన టీచర్లకు టెట్ పరీక్ష

- పంతుళ్లకు కొత్త పరీక్ష!
- టెట్ పాస్ కాకపోతే ఉద్యోగం ఊస్ట్
- సుప్రీంకోర్టు తీర్పుతో టీచర్లలో ఆందోళన
- తమిళనాడులో తప్పని సరి చేస్తే ఒక్క శాతం పాస్ అయ్యారు.
- ఏపీలో 50శాతం కూడా పాస్ కాలేదు.
- తెలంగాణలో అమలు చేస్తే అంతే సంగతులు!
- ఆ పరీక్ష పెడితే నేను కూడా పాస్ కాకపోవచ్చు. అంటు ఉపాధ్యాయ సంఘ నాయకుడు శ్రీపాల్ ప్రకటన
- అప్పీలుకు వెళ్లామని ఉపాధ్యాయ సంఘాల నిర్ణయం
- తెలంగాణ ప్రభుత్వం చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి
- టెట్ పరీక్ష వల్ల 50 వేల మంది ఉపాధ్యాయుల కొలువులు పోవొచ్చు

## పూర్తి కథనం రేపటి మీ "నేటిధాత్రి"లో



## సీఎం రేవంత్‌తో యూఎస్ కాన్సూల్ జనరల్ విలియమ్స్ భేటీ



**హైదరాబాద్, నేటిధాత్రి:**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని యూఎస్ కాన్సులేట్ కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధి, తదితర అంశాలను వీరు చర్చించారు. ఇఈవలే విలియమ్స్ హైదరాబాద్ కాన్సూల్జనరల్‌గా బాధ్యతలు స్వీకరించారు.

## కొడంగల్‌లో సీఎం నివాసం ముట్టడికి యత్నం



**వికారాబాద్,నేటిధాత్రి: :**
వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి నివాసాన్ని ముట్టడించేందుకు యత్నించిన అంగన్వాడీ కార్యకర్తలు యత్నించారు. అయితే పోలీసులు అడ్డుకుని వీరిని అదుపులోకి తీసుకున్నారు. తమ సమస్యలు పరిష్కరించాలంటూ జిల్లా నలుమూలల నుంచి 300 మంది అంగన్వాడీ కార్యకర్తలు.. సీఎం నివాసం ముట్టడి కోసం కొడంగల్ వచ్చారు. స్థానిక బస్టాండ్‌లో నిరసన తెలిపారు. అనంతరం సుమారు 40 మంది సీఎం ఇంటి ముట్టడికి యత్నించగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు.

## బీహార్ సర్ ప్రక్రియపై సుప్రీం కీలక వ్యాఖ్యలు

- చట్టబద్ధత లోపిస్తే మొత్తం ప్రక్రియను రద్దు చేస్తాం
- కేంద్ర ఎన్నికల సంఘానికి సుప్రీం ధర్మాసనం హెచ్చరిక



**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**
అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న బీహార్‌లో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్ పక్రియపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కేంద్ర ఎన్నికల సంఘం అనుసరించిన పద్ధతిలో ఏదైనా చట్టవిరుద్ధంగా జరిగితే మొత్తం సర్ పక్రియను రద్దు చేస్తామని ఈసీని హెచ్చరించింది. సర్‌కు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లను సోమవారం జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చిలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా సర్ పక్రియపై ధర్మాసనం కీలక వ్యాఖ్యలు

12లో




## వక్ఫ్ సవరణ చట్టంపై సుప్రీంకీలక ఆదేశాలు

- పలు సవరణల్లో ఆంక్షలు విధిస్తూ ఆదేశాలు
- చట్టసవరణను నిలిపివేయాలన్న పిటిషన్లపై విచారణ

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**
వక్ఫ్ సవరణచట్టం2025 లో కీలక ప్రొవిజన్‌ను నిలిపివేస్తూ సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కనీసం



## సంక్షేమం,అభివృద్ధి ఆగిపోయిందన్న హరీష్

**హైదరాబాద్, నేటిధాత్రి:**
రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి పూర్తిగా ఆగిపోయాయని భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. బిల్లులు ఇవ్వట్లేదని ప్రైవేటు ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ బందు చేశారని, ఫీజు రీయింబర్స్‌మెంట్ బిల్లులు ఆపేయడంతో కాలేజీలు బందు అయిపోయాయని హరీష్ రావు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ప్రస్తుత ప్రభుత్వ తీరు వల్ల చాలా సమస్యలు మొదలయ్యాయని విమర్శించారు.

## కడియం శ్రీహరి వెంటనే రాజీనామా చేయాలి

### మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ డిమాండ్

09లో



**హన్మకొండ, నేటిధాత్రి:**
ఎమ్మెల్యే కడియం శ్రీహరికి నీతి ఉంటే రాజీనామా చేయాలి అని మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజక




# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక





మంగళవారం 16-09-2025 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 21 సంచిక : 145 రూ॥ 6.00


21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

నేటిధాత్రి

# 21వ వసంతపు తోరణం

**చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"**

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "20 మైలు రాళ్లు " దాటుకొని ముందుకు సాగుతూ , తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ **"21 వ వసంతం"** లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

## "నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో

**మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ , సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్పూర్తిగా కోరుకుంటూ....**



మీ
**కట్టా శివ సుబ్రహ్మణ్యం**
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444



**వసంతాల అక్షరోద్యమం**



మీ
**కట్టా రాఘవేందర్ రావ్**
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999


Corporate Office Address :

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034



# నేటిధాత్రి®
తెలుగు వార్త పత్రిక
నిర్భయమైన వార్తల నిజరూపం
21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం



మంగళవారం 16-09-2025 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 21 సంచిక : 145 రూ॥ 6.00




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888




# పొత్తులతోనే కొంప ముంచుకుంటున్న కాంగ్రెస్!

ఎక్స్‌క్లూజివ్ నేటిధాత్రి exclusive



## ఒంటరిగా పోటీ కాంగ్రెస్‌కు ఎప్పటికైనా లాభం!

- సాగిలపడినంత కాలం ఇదే ఫలితం
- సీట్లు కాంగ్రెస్ అడుక్కోవడం దురదృష్టకరం
- ప్రాంతీయ పార్టీలు ఎదురు తిరిగి మొదటకే మోసం
- "ఆప్" చేతిలో ఇప్పటికే మోసపోయింది
- "మహారాష్ట్ర"లో పరువు పోగొట్టుకున్నది
- ఉత్తరప్రదేశ్" లో "ఎస్పీ" ఇచ్చిన సీట్లు తీసుకున్నది
- "హర్యానా"లో "ఆప్" మూలంగా ఆగమైపోయింది
- "డిల్లీ"లో దిక్కు లేకుండా పోయింది
- ఇప్పుడు "బీహార్" లో "ఆర్జేడీ" కూడా "కాంగ్రెస్" ను బెదిరిస్తోంది



## "130 ఏళ్ల చరిత్ర" పార్టీకి వుంటే సరిపోదు

హైదరాబాద్, నేటిధాత్రి:

దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బలం పెరుగుతోంది. పార్టీ అన్ని రాష్ట్రాలలో పుంజుకుంటోంది. ముఖ్యంగా రాహుల్ గాంధీ గ్రాఫ్ బాగా పెరుగుతోంది. రాహుల్ చెప్పే మాటలను జనం బాగా నమ్ముతున్నారు. ఆయన కోసం జనం సభలకు, ర్యాలీలకు విపరీతంగా వస్తున్నా రు. అయినా కాంగ్రెస్ పార్టీ ఇంకా ప్రాంతీయ పార్టీలను ఎందుకు నమ్ముకుంటోంది? ప్రాంతీయ పార్టీల దయా దాక్షిణ్యాల మీద ఎందుకు ఆదారపడుతోంది? ఏ వామపక్షాలనైనతే కాంగ్రెస్‌బలంగా నమ్మిందో తున్నాయి. కూర్చున్న చెట్టు కొమ్మ నరు క్కున్న వామపక్షాల పుణ్యమా? అని కాంగ్రెస్ గడ్డు రోజలు తెచ్చుకున్నది. ఇప్పటికైనా కాంగ్రెస్‌పార్టీ తేరుకోవాల్సిన అవసరం వుంది. 130 సంవత్సరాల చరిత్ర వుందని చెప్పుకోవడం కాదు? అప్పటి రాజకీయాలను చూపించే శక్తి తెచ్చుకోవాలి. రాజులైనా, రాజ్యాలైనా పట్టాభిషేకమే కీలకం. రాజకీయాలైనా, నాయకులైనా పదవులే ముఖ్యం. ఈ విషయం రాహుల్‌గాంధీ పదే పదే మర్చిపోతున్నాడు. ఘజనీ లాగా ఎన్నిసార్లు దండయాత్ర

- ఒంటరిగా పోటీ చేయడానికి కాంగ్రెస్ భయపడుతోంది
- ఉత్తరాధిలో బలపడకపోతే భవిష్యత్తు ఆగమ్యగోచరం
- ఇప్పటికైనా మేలుకోకపోతే మరో పదేళ్లయినా కోలుకోవడం కష్టం
- అవకాశాలు అందివచ్చినప్పుడు అందుకోకపోతే వెనుకబాటు తప్పదు
- ప్రత్యర్థి బలంగా వున్నప్పుడు జనం ఏది చెప్పినా వినరు
- మూస వాదాలను నుంచి కాంగ్రెస్ బైటకు రాకపోతే జనం గెలిపించరు

- నిజాలు మాత్రమే జనం నమ్మడం లేదు
- నమ్మించగల శక్తి వున్ననాయకులనే నమ్ముతున్నారు
- ప్రాంతీయ పార్టీలకు బలమవుతున్నారు
- దేశ వ్యాప్తంగా బలహీనపడిపోయారు
- జాతీయ పార్టీ పొత్తుల కోసం వెంపర్లాడితే గెలవదు
- ప్రాంతీయ పార్టీల చేతిలో పావుగా మారక తప్పదు

ఆ వామపక్షాలు కాంగ్రెస్‌ను నిండా ముంచాయి? యూపిఏ వన్‌లో వామపక్షాలకు కాంగ్రెస్ ఎంతో ప్రాధాన్యత కల్పించింది. అయినా వామపక్షాలు కాంగ్రెస్‌ను నమ్మలేదు. రెండోసారి యూపిఏలో వామపక్షాలు అడుగడుగునా కాంగ్రెస్‌ను మోసం చేస్తూ వచ్చాయి. పార్టీని బ్లాక్ మెయిల్ చేస్తూ వచ్చాయి. కాంగ్రెస్ అండతో గెలిచిన వామపక్షాలు కాంగ్రెస్‌ను ఒక రకంగా అల్లాడించాయి. దేశంలో కాంగ్రెస్ ఈ పరిస్థితి రావడానికి కారణం వామపక్షాలు. ప్రాంతీయ పార్టీలు. ఎవరు తీసుకున్న గోతిలో వాళ్లే పడుతారన్నట్లు కాంగ్రెస్‌ను ఇబ్బంది పెట్టిన వాపక్షాలు కూడా కనుమరుగై పోయాయి. ఒకప్పుడు దేశంలో కీలకపాత్ర పోషించిన వామపక్షాలు కాంగ్రెస్ మీద కత్తి దూసి ఆఖరుకు అడ్రస్ లేకుండాపోయాయి. ఒక రకంగా చెప్పాలంటే బిజేపి ఇంతలా పుంజుకోవడానికి వామ పక్షాలే పరోక్ష కారణం. కాంగ్రెస్ పార్టీ ఉదారతను అలుసుగా తీసుకొని ఆపార్టీని నిర్వీర్యం చేస్తే తాము బలపడతామని వామపక్షాలు భావించాయి. కాని కాంగ్రెస్‌ను ఇబ్బందుల పాలు చేస్తే బిజేపి బలం పెరుగుతుందని ఆలోచించలేకపోయాయి. ఆ తర్వాత దేశంలోనే వామపక్షాలకు ఉనికి లేకుండా పోతాయని కూడా ఊహించలేదు. కాంగ్రెస్ అధికారం లోవున్నంత కాలం ప్రభుత్వం మీద నిరసనలు, ధర్నాలు, బంధులు చేపట్టేవి. మరి ఇప్పుడు పదకొండేళ్లుగా నోరు విప్పడానికి కూడా వామపక్షాలు ధైర్యం చేయలేకపో

చేశాడన్నది ఆదర్శం ఎప్పుడూ కాదు. విఫల ప్రయత్నాలు ఎన్ని సార్లు చేసినా ఉపయోగం లేదు. అవకాశాలను అందిపుచ్చులేని వారు నాయకులుగా పనికిరారు. ప్రజాసేవ అనేది పదవుల్లో వున్నప్పుడే ఎక్కువ చేయగలరు. విస్తృతమైన సేవ చేయగలరు. నిజం చెప్పాలంటే రాహుల్ గాంధీ 2009లోనే తప్పటడుగు వేశారు. 2004లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. సోనియాగాంధీ ప్రదాని కావాలనుకున్నారు. కాలేకపో యారు. 2009లో కూడా ప్రజలు కాంగ్రెస్‌కు అవకాశమిచ్చారు. రాహుల్ గాంధీ చేజేతులా దానిని జార విడుచుకున్నారు. ఆనాడు ప్రధానిగా పనిచేసి ఐదేళ్లు పాలన చేసి, తర్వాత ఓడిపోయినా మాజీ ప్రదాని అనే గౌరవం వుండేది. కష్టపడకుండానే అన్నీ అవకాశాలు అందినప్పుడు జార విచుకోవడమంత మూర్ఖత్వం మరొకటి లేదు. మంత్రి పదవి వద్దన్న రాహుల్ గాంధీ ఈ పదకొండు సంవత్సరాలలో ఏం సాధించారు. రాజకీయాలు ఏం అవగాహన చేసుకున్నారు. తాను ప్రధాని అయితే ప్రజలకు ఏంచేయలగలను అనేది కూడా ఆయన ఇప్పటికీ చెప్పలేకపోతున్నారు. కాంగ్రెస్‌ను బలోపేతం చేయడం కోసం అనవసర వృధా ప్రయత్నాలు చేస్తున్నారు. చరిత్రో పోరాటం చేసి గెలిచిన వారున్నారు. అందివచ్చిన అవకాశాలతో పదవులు అందుకున్నవారున్నారు. ప్రజలకు మెరుగైన సేవలందించిన వారు కూడా వున్నారు. రాజకీయాల్లో వ్యూహాలకన్నా మిన్నవైనవి ఏమీ వుండవు. వ్యూహాలు లేకపోతే రాజకీయాల్లో ఎప్పటికీ రాణించలేరు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా చేసినంత కాలం పగ్గాలు ఆయన చేతిలో పెట్టలేదు. పగ్గాలు రాహుల్ గాంధీ అందుకోలేదు. రాహుల్ గాంధీ స్థానంలో మరే నాయకుడు వున్నా, కాంగ్రెస్‌ను అదికారంలోకి తీసుకొచ్చేవారు. పార్టీ అధ్యక్షుడి పదవే మోయలేని రాహుల్ గాంధీ దేశ బాద్యతను ఎలా నిర్వర్తిస్తారో అర్థం కావడం లేదు. ఎందుకంటే ఆయన నాయకత్వమంతా ఫెయిల్యూర్‌తోనే మొదలౌతోంది.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

ఫెయిల్యూర్ కాంగ్రెస్ మూట గట్టుకుంటోంది. పదేళ్ల కాలంలో కాంగ్రెస్ గెలిచింది వుందా? కాంగ్రెస్‌ను రాహుల్ గెలిపించాడన్న భావన పార్టీలో వుందా? ఆయన వ్యూహాలన్నీ అపజయాలుగానే మిగిలిపోతున్నాయి. ఇంకా నాలుగేళ్ల తర్వాత రాజకీయాలు ఎలా వుంటాయో తెలియవు. ఈసారి కూడా రాహుల్ గాంధీ తన పంథాను మార్చుకోలేకపోతే దేశంలో కాంగ్రెస్ ప్రజలకు మరింత దూరమవడం ఖాయం. దేశంలో ప్రజలు బిజేపిని గెలిపిస్తున్నారంటే, మరో ప్రజలకుమరో ప్రత్యామ్నాయం కనిపించడం లేదు. రాహుల్ గాంధీ మీద

ప్రజలకు నమ్మకం కుదరడం లేదు. ఇప్పటికీ రాహుల్ విషయంలో చిన్న పిల్లల చేష్టలే ఎక్కువ కనిపిస్తున్నాయి. ఇది మానుకోవాలి. హుందాగా రాజకీయాలు చేయడం అలవర్చుకోవాలి. ముఖ్యంగా ఇప్పటికైనా సరే ప్రాంతీయ పార్టీలకు దూరంగా వుండాలి. ఎన్నికల తర్వాత పొత్తులకు పోవాలే తప్ప, ఎన్నికలుముందు పొత్తులే కాంగ్రెస్‌ను నిండా ముంచేస్తున్నాయి. ఒక్కసారి గత ఐదారేళ్లుగా కాంగ్రెస్ పార్టీ వ్యవహారం చూస్తుంటే, ప్రాంతీయ పార్టీలను నమ్మి బొక్కా బోర్లా పడుతూ వస్తోంది. తన కాళ్ల మీద తాను కాంగ్రెస్ పార్టీ నిలబడలేకపోతోంది. ఉత్తర ప్రదేశ్‌లో సమాజ్ వాదీ పార్టీ ఇచ్చే సీట్ల మీద ఆదారపడి రాజకీయం చేయడం కాంగ్రెస్ దురదృష్టకరం. 80 లోకసభ సీట్లులో 15 సీట్లు ఇస్తే చాలనుకుంటే కాంగ్రెస్ నాయకులు ఏం కావాలి. వారి రాజకీయ భవిష్యత్తు ఏం కావాలి. పార్టీలు చీలితే బిజేపి బాగు పడుతుందన్న భ్రమ నుంచి కాంగ్రెస్ బైటకు రావాలి. కాంగ్రెస్‌ను బలోపేతం చేసుకోవాలి. 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోవడానికి ఫ్రధాన కారణం ఆప్. అదే ఆప్‌తో సక్యత వల్ల కాంగ్రెస్‌కు మరింత నష్టమే మిగిలింది తప్ప లాభం జరగలేదు. నిజానికి 2013లో ఆప్‌కు డిల్లీలో మద్దతు ఉపసహంరించుకోవడం కాంగ్రెస్ చేసిన మొదటి తప్పు. తర్వాత ఆప్ కోసం చేతులు చాప డం కాంగ్రెస్ చేసిన రెండో తప్పు. అక్కడితో ఆగకుండా పదేపదే ఆప్ కోసం తన రాజకీయాన్ని కాంగ్రెస్ కోల్పోతూ వచ్చింది. హర్యానాలో గెలవాల్సిన కాంగ్రెస్‌ఎందుకు ఓడిపోయింది. ప్రతిపక్షాల మధ్య ఐక్యత లేని కారణంగానే అదికార బిజేపి విజయాలు సొంతం చేసు కుంటోంది. ప్రతిపక్షాల మధ్య లుక లుకలు ఎప్పటికప్పుడు కొత్తగా పుట్టు కొస్తున్నాయి. డిల్లీ మాజీ ముఖ్య మంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను జైలు కు పంపించినప్పుడు ఆయనకు మద్ద తుగా కాంగ్రెస్ నిలిచింది. తర్వాత హర్యానా ఎన్నికలకు ముందు ఆప్‌తో కలిసి బిజేపికి వ్యతిరేకంగా ప్రచా రం సాగించింది. ఆఖరుకు ఎన్ని కలు దగ్గర పడి టికెట్ల పంపకాలలో తేడా వచ్చింది. ఆప్ జెల్లకొట్టి కాంగ్రెస్‌కు హాండ్ ఇచ్చింది. దాంతో మళ్లీ హర్యానాలో మూడోసారి బిజేపి గెలిచింది. హాట్రిక్ సాధిం చింది. అదే

సమయంలో కాంగ్రెస్, ఆప్‌లు సర్ధుకుపోతే అధికారం దక్కేది. కాని కలిసి సాగలేదు. అది డిల్లీలో కూడా బిజేపి అదికారంలోకి రావడానికి కారణమైంది. ప్రతి చోట కాంగ్రెస్ మీద ఇతర ప్రాంతీ యు పార్టీలు ఆదిపత్యం వహించాలనే చూస్తున్నాయి. తాజాగా బిహార్ లో నిన్నటి వరకు మహాగట్‌బం దన్‌లో భాగంగా ఆర్జేడీ కోసం కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రచారం చేస్తూ వచ్చింది. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ పూర్తిగా అక్కడ దృష్టిపెట్టింది. ఎలాగైనా సరే బిజేపిని, జేడీయూకు అధికారానికి చరమగీతం పాడాలని రాహుల్ గాందీ ఎంతో కృషి చేస్తూ వస్తున్నారు. అందులో భాగంగా ఓట్ చోరీ అనే విషయాన్ని పెద్దఎత్తున జనంలోకి తీసుకెళ్లారు. బీహార్ సాక్షిగా ఎన్నికల సంఘం మీద పెద్దఎత్తున ఆరోపణలు చేశారు. 65లక్షల ఓట్ల గల్లంతుపై న్యాయం పోరాటం చేస్తున్నారు. ప్రజల్లో వుంటూ చైతన్యాన్ని రగిలిస్తున్నారు. తీరా ఎన్నికల తేదీ ప్రకటన దగ్గరకు వచ్చేసరికి ఆర్జేడీ నాయకుడు తేజస్వి యాదవ్ అన్ని సీట్లలో పోటీ చేస్తామంటూ బాంబు పేల్చారు. ఇలా ప్రాంతీయ పార్టీలను నమ్ముకొని పదేళ్లుగా రాజకీయం చేసినా ఎదుగూ బొదులేదు. ఇలా తమ శ్రమను ప్రాంతీయపార్టీలకు వృదా చేయడం కన్నా, పార్టీని బలోపేతం చేసుకోవడం ఎంతైనా అవసరం. బిజేపిని ఓడించాలన్న లక్ష్యంతో ప్రాంతీయ పార్టీలను పెంచి పోషిస్తున్నారు. అయినా కాంగ్రెస్ మీద ఆ పార్టీలకు కృతజ్ఞత వుండడం లేదు. అందుకే ఇక నుంచైనా ఒంటరి పోరు మీద దృష్టిపెట్టండి. అదే పార్టీని గట్టెక్కిస్తుంది.



# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక



మంగళవారం 16-09-2025 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 21 సంచిక : 145 రూ॥ 6.00



VASAVI GROUP

You dream. We deliver.

MOST PREFERRED BUILDER OF THE YEAR 2023

BY TIMES GROUP

# THINK HYDERABAD. THINK VASAVI GROUP.

3 DECADES OF TRUST



## CREATING LANDMARKS, BUILDING BONDS

With over three decades of legacy, Vasavi Group is committed to creating iconic landmarks that inspire generations. Renowned for trust, quality, and innovation, we craft homes and commercial spaces that blend aesthetic brilliance with functional excellence. Our dedication to integrity, transparency, and timely delivery makes us a trusted name in Hyderabad's real estate. Choose Vasavi Group to turn your dreams into reality and experience modern living at its best.

| | | | |
|---|---|---|---|
| 08 Million sq. ft. Built | 17 Commercial Projects | 30 Residential Projects | |
| 50 Million sq. ft. 5 Years Target | 310 Acres Villa Plots Sold | 4510 Apartments Built | 25,000+ Happy Residents |

+91 90191 00099

www.thevasavigroup.com

Members of CREDAI HYDERABAD | NAREDCO TELANGANA

SCAN TO DOWNLOAD ALL PROJECT BROCHURES

RESIDENTIAL | COMMERCIAL | RETAIL | IT PARKS | OPEN PLOTS

## ఝరాసంగం మండలం బీజేపీ అధ్యక్షులు బంటు విశ్వానాథం



**జహీరాబాద్, నేటిధాత్రి:**
హొసంగారెడ్డి జిల్లా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు యాన్, రామచందర్ రావు అన్న పిలుపు మేరకు,జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి అక్క అధేశాల మెరకు భారతీయ జనతా పార్టీ ఝరాసంగం మండల అధ్యక్షులు బంటు విశ్వనాథం ఆధ్వర్యంలో సేవా పఖ్వాడ వర్క్‌షాప్ కార్యక్రమం,సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవం, మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినోత్సవం పురస్కరించుకొని వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఝరాసంగం మండల ఉపాధ్యక్షులు యాదవ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు,డాక్టర్ నర్సింలు, పెద్దలోడి రమేష్, కార్యదర్శులు అశోక్, బూత్ అధ్యక్షులు అర్పన్ కుమార్,బస్వరాజ్,పరశురాం,భాగ్యరం తదితరులు పాల్గొన్నారు,

## ఘనంగా ఊరంతా బొడ్డెమ్మ సంబరాలు...!



▸▸ మొదలాయే... ప్రకృతిని ఆరాధించే పండగ...

**కేసముద్రం, నేటిధాత్రి:**
కేసముద్రం మున్సిపాలిటీ లోని కేసముద్రం విలేజ్ బస్టాండ్ సెంటర్ తోట బజార్ లో తొమ్మిది రోజులపాటు నిర్వహించే బొడ్డెమ్మ పండగ వేడుకలను మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. తెలంగాణ ఆడపడుచులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూసే బొడ్డెమ్మ మరియు బతుకమ్మ పండగ రానే వచ్చింది. ఈ పండగ వస్తే తెలంగాణ మహిళలకు ఎక్కడ లేని ఉత్సాహం వచ్చేస్తుంది. పొద్దంతా ఎన్ని పనులు చేసి అలసిపోయిన సాయంత్రం సంధ్యా సమయం అయిందంటే వారి ఆనందాలకు ఆకాశమే హద్దుగా అన్నట్టుగా వాళ్ళ యొక్క సంబరాలు భక్తి పాటలతో జానపద గేయాలతో లయబద్ధంగా ఆడుతూ పాడుతూ కోలాటాలు వేస్తుంటే చూడడానికి రెండు కళ్ళు చాలవుగా అన్నట్టు ఊరు ఊరంతా వాడవాడలా బొడ్డెమ్మ సంబరాలు మహిళలు ఎంతో జోరుగా హుషారుగా బొడ్డెమ్మ సంబరాలు జరుపుకుంటున్నారు. మహిళలు ఎంతో ఎదురు చూస్తున్న బతుకమ్మ పండుగకు తొమ్మిది రోజుల ముందు అమావాస్యకు పితృపక్ష రోజులలో గౌరీ దేవికి అత్యంత పవిత్రమైన రోజులుగా భావించి నిర్వహించే బొడ్డెమ్మ పండుగ వేడుకలను కన్నె పిల్లలు,మహిళలు సాయంత్రం సంధ్యా సమయములో పుట్ట మట్టి తీసుకొని వచ్చి తొమ్మి దొంతరలు లేదా ఐదు లేదా మూడు అమ్మవారి ప్రతిరూపంగా భావించి (గద్దెలుగా) పేర్చి తయారుచేసి ఎర్రమట్టితో అలికి, పసుపు, కుంకుమ పూలతో అలంకరించి గౌరీ దేవి రూపంలో తల్లికి తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో ఆటపాటల కోలాటాలతో నిర్వహిస్తారు. బొడ్డెమ్మ చరిత్ర కొన్ని కథనాల ప్రకారం బొడ్డెమ్మ పండుగ బతుకమ్మ కంటే ముందు నుంచి ఉంది అని చరిత్ర చెబుతోంది, క్రీస్తుశకం 8వ శతాబ్దంలో అంతకంటే ముందు నుంచే ఈ పండుగ ఆచరణలో ఉందని భావిస్తున్నారు. రామాయణ ,మహాభారత, భాగవత ఘట్టాలను, శివపార్వతి, సీతారాముల కళ్యాణ ఘట్టాలను జానపదుల పాటల రూపంలో బొడ్డెమ్మ పండుగలో కోలాటాల ఆటపాటలతో జరుపుకున్నారని.ఈ పండుగ తెలంగాణ సాంస్కృతిలో ప్రకృతిని ప్రకృతి ఇచ్చే పూలతో ప్రకృతిని ఆరాధించడమే ఈ బొడ్డెమ్మ, బతుకమ్మ పండగ అని పురాణాలు చెబుతున్నాయి, ఈ బొడ్డెమ్మ పండగ ఒక భాగం ఇది మహిళలు తమ సాంస్కృతిక సాంప్రదాయాలను గుర్తించుకోవడానికి ఆనందించడానికి ఒక వేదికగా అందిస్తుంది.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**జహీరాబాద్, నేటిధాత్రి:**
కోహీర్ లోని జడ్. పి. హెచ్. ఎస్ దిగ్వాల్ పాఠశాలలో 2001-02 బ్యాచ్ పూర్వ విద్యార్థులు తమ 23వ ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తరగతి ఉపాధ్యాయులు రామ్మూర్తి, ధర్మయ్య, శ్రీనివాస్, యాదగిరి, సతీష్ లు పాల్గొని విద్యార్థులకు విలువైన సలహాలు, సూచనలు అందించారు. తెలుగు ఉపాధ్యాయులు శ్రీనివాస్ పద్యాలతో కూడిన ప్రత్యేక పాటతో విద్యార్థులను అలరించారు. మల్లేశ్వరి, సుమిత్ర, శివకుమార్, సురేందర్, సత్యనారాయణ తమ చదువుకున్న రోజులను గుర్తుచేసుకుంటూ, ఉపాధ్యాయుల పట్ల తమ అనుభూతులను పంచుకున్నారు.

## ఆసుపత్రిలో రాజ్యమేలుతున్న అపరిశుభ్రత



**జహీరాబాద్, నేటిధాత్రి:**
జహీరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అపరిశుభ్రత రాజ్యమేలుతోంది. రోగుల కంటే చెత్తే ఎక్కువగా దర్శనమిస్తోంది. ఆసుపత్రి ప్రాంగణంలో చెత్త కుప్పలు పేరుకుపోవడంతో ఎలుకలు తిరుగుతున్నాయి. ఆసుపత్రి అధికారులు, ఉన్నతాధికారులు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని రోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ముందస్తుగా గ్రీన్ వుడ్ హైస్కూల్లో బతుకమ్మ వేడుకలు



**మహాదేవపూర్, నేటిధాత్రి:**
ముందస్తుగా బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ పండుగ ముందస్తు వేడుకలలో భాగంగా ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు అందరూ కలిసి రంగురంగుల తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ముత్యాల ముగ్గులు రంగవల్లులతో ప్రాంగణాన్ని తీర్చిదిద్ది దానిలో బతుకమ్మను నెలకొల్పి కోలాటాలతో, బతుకమ్మ పాటలతో, నృత్యాలు చేస్తూ ఘనంగా గ్రీన్ వుడ్ హై స్కూల్ క్రీడా ప్రాంగణంలో జరుపుకున్నారు తదనంతరం ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ అంటే బతుకమ్మలోని రంగురంగుల పూలు మన జీవితం రంగుల మయంగా ఉండాలని, అందరితో కలిసి ఆడడం అంటే జీవితాంతం అందరితో కలిసి మెలిసి సుఖసంతోషాలతో ఎలా జీవించాలో నేర్పే పండుగనే బతుకమ్మ పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాపు, పిఎసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి, కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి, స్కూల్ డైరెక్టర్ ఆకుతోట రాజకుమార్, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై పవన్ కుమార్, మాజీ ఎంపిటిసి ఆకుతోట సుధాకర్, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు కటకం అశోక్, మండల ప్రచార కమిటీ అధ్యక్షుడు కడార నాగరాజు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాల వర్కర్స్ రిలే నిరాహార దీక్ష




- భోజనాలు లేక ఇబ్బంది పడుతున్న విద్యార్థులు
- విద్యార్థులే వంట చేసుకుంటున్నారు
- జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలి

**భూపాలపల్లి, నేటిధాత్రి:**
జిల్లా కేంద్రంలోని కృష్ణ కాలనీలో ఉన్న ఆశ్రమ పాఠశాల వద్ద వర్కర్స్ రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అన్నారు గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్లో పనిచేస్తున్న డైలీ వేజ్,కాంటినింజెంట్ వర్కర్ల సమస్యల పరిష్కారంకై రాష్ట్రవ్యాప్తంగా ఆశ్రమ పాఠశాల వర్కర్స్ రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు ఈ ధర్నా కార్యక్రమానికి జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు కిషన్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూగిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్లో పనిచేస్తున్న డైలివేజ్ డైలీవేజ్, కాంటినెంట్, పార్ట్ టైం వర్కర్లకు గత 30 సంవత్సరాలుగా పైగా జిల్లాకలెక్టర్ గెజిట్ ప్రాకారం వేతనాలు చెల్లిస్తున్నారు. కాని ఇప్పుడు 2021 జూన్ 15వ తేదీన బిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ఆర్థిక శాఖ విడుదల చేసిన జీ ఓ 3 364 ప్రకారం వేతనాలు చెల్లించాలని ఆదేశాలు ఇచ్చారు. దీని ఫలితంగా వేతనాలు బాగా తగ్గుతున్నాయి. కావునా జీ.ఓ 64 మలును నిలిపివేయాలని, ఇప్పుడు చెల్లిస్తున్న. విధంగానే జిల్లా కలెక్టర్ కనీస వేతనాల సర్క్యులర్ (గెజిట్) ప్రకారం యధావిధిగా వేతనాలు చెల్లించాలని కొరుతున్నాము. 212 జి.ఒ ను సవరించి 2014 నాటికి 5 సంవత్సరాల సర్వీస్ వున్న వారందరిని పర్మినెంట్ చేయాలని, మిగతా పోరందరికి నల్గొండజిల్లాలో కోంతమందికి ఇస్తున్న విదంగా టైం స్కేల్ ఇన్వాలని, ఔట్సోర్సింగ్ విదానం అమలు చేయరాదని కోరుతున్నాము.జీఓ నెం.64తో భారీగా తగ్గిపోతున్న వేతనాలు : పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచవలసిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా 2021లో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన జీఓ నెం.64ను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయటం వలన గిరిజన కార్మికుల వేతనాలు నెలకు రూ? 4 వేల నుండి 15 వేలవరకు తగ్గుతున్నాయి. ఉదా? ఉమ్మడి ఖమ్మం జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో ఇప్పుడు నెలకు రూ.26,800/-ల వేతనం పొందుతున్న డైలీవేజ్ వర్కర్ జీవో నెం. 64 అమలుచేస్తే జీతం నెలకు రూ.11,700/-లకు తగ్గిపోతుంది. అంటే ఒక్క నెలకు రూ.15100/-లు నష్టపోతాడు. మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న డైలీవేజ్ వర్కర్ నెలకు రూ.5,500/-లు, నాన్ మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న వర్కర్లు నెలకు రూ.4.530/-లు జీతాన్ని నష్టపోతారు. అన్ని జిల్లాలలో జిల్లాకలెక్టర్ గెజిట్లు జి.ఒ 64 కన్నా ఎక్కువగా వున్నాయి. జీఓ నెం.64 ప్రకారం వేతనాలు చెల్లిస్తే అన్ని జిల్లాల్లో వేతనాలు తగ్గుతాయి అని వారు అన్నారుపర్మినెంట్ / టైం స్కేల్ చేయాలిఅప్పటి వరకు జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం జీతాలు చెల్లించాలి.మరణించిన వారి స్థానంలో కుటుంబ సభ్యులకు పని కల్పించాలి పూర్తి కాలం పని చేస్తున్న వారందరికి పూర్తి వేతనాలు ఇవ్వాలిరాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో బోడ పద్మ విజయ బొచ్చు స్వరూప స్వామి వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## సేవా పక్షంమండల కార్యశాల నిర్వహించిన భాజపా నాయకులు



**రామడుగు, నేటిధాత్రి:**
కరీంనగర్ జిల్లా రామడుగు మండల కేంద్రంలో సేవా పక్షం మండల కన్వీనర్ పోచంపెల్లి నరేష్ ఆధ్వర్యంలో సేవాపక్షం మండల కార్యశాల నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల ఇంచార్జి జాడి బాల్ రెడ్డి హాజరై మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఈనెల 17న ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా పక్షం రోజులు పార్టీ తెలిపిన సేవ కార్యక్రమలు గాంధీ జయంతి వరకు నిర్వహించాలని, తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ప్రతి బూత్ లో జాతీయ జెండా ఎగురవేయాలని తెలిపారు. మండల కేంద్రంలో బ్లడ్ డోనేషన్ క్యాంప్, శక్తి కేంద్రం ఇంచార్జి పరిధిలో స్వచ్ భారత్ కార్యక్రమాలు, జన్మదినం సందర్భంగా పండ్లు పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. దీన్ దయల్ జయంతి రోజున ప్రతి బూత్ లో ఐదు మొక్కలు నాటాలని తెలిపారు. అదేవిధంగా అక్టోబర్ రెండవ తేదీన గాంధీ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రిల జయంతి వేడుకలు ప్రతి బూత్ లో నిర్వహించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ మండల శాఖ అధ్యక్షులు ఒంటెల కరుణాకర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బండ తిరుపతి రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పురేళ్ల శ్రీకాంత్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు వేముండ్ల కుమార్,కళ్లెం శివ, జాతరగొండ ఐలయ్య, మండల కార్యదర్శిలు గుంట అశోక్, కడారి స్వామి, దళిత మోర్చా మండల అధ్యక్షుడు సంటి జితేందర్, యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి దయ్యాల రాజు, మండల ఉపాధ్యక్షులు బండారి శ్రీనివాస్, మండల అధికార ప్రతినిధి మాడిశెట్టి అనిల్, సీనియర్ నాయకులు కట్ట రవీందర్, బద్ధం లక్ష్మారెడ్డి, షేవెళ్ల అక్షయ్, బూత్ కమిటీ అధ్యక్షులు దయ్యాల వీరమల్లు, దైవల తిరుపతి గౌడ్, ఉత్తేం కనుకరాజు, బుర్ర శ్రీధర్, ఎగుర్ల ఎల్లయ్య, మడికంటి శేఖర్, మంద రాజశేఖర్, వెంకట్ రెడ్డి, పురంశెట్టి మల్లేశం, వడ్లూరి రాజేందర్ చారి తదితరులు పాల్గొన్నారు.

## దిగులు చెందుతున్న పత్తి రైతన్నలు.....!



▸▸ భారీ వర్షాలకు పంటకు నష్టం.....

▸▸ ఎర్రబారుతున్న పత్తి.....

**జహీరాబాద్, నేటిధాత్రి:**

భారీ వర్షాలకు పత్తి రైతులు నష్టపోతున్నారు. వేల రూపాయలు పెట్టి సాగు చేసిన పత్తి పంట చేతికి వచ్చే సమయంలో దెబ్బ తిన్నది. ప్రారంభంలో పత్తి పంట ఆశాజనకంగా ఉండడంతో రైతులకు సంబరపడ్డారు. కానీ పంట ఏపుగా పెరిగే సమయంలో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు పత్తి పంట దెబ్బతినడంతో పత్తి రైతన్నలు దిగులు చెందుతున్నారు.

- మండల పరిధిలో..

నుంచి మండలంలో కొన్ని సంవత్సరాల రైతులు అధిక విస్తీర్ణంలో పత్తి సాగు చేస్తున్నారు. మండలంలో 33 వేల ఎకరాల్లో పత్తి సాగైనట్లు అధికారులు తెలిపారు. వర్షం ఎక్కువైనా కొంతమేర పంట తట్టుకుంటుందని ఉద్దేశంతో అన్నదాతలు పత్తి పంట సాగుకు మొగ్గు చూపారు. వర్షాలు అశజనకంగా ఉండటంతో ప్రారంభంలో ప్రతి చేనుకు ఆశ జనకంగా ఉండేది. పంట ఎక్కువగా పెరగడంతో దిగుబడులపై ఆశలు పెట్టుకున్నారు. ఇటీవల గత 15 రోజుల నుంచి భారీ వర్షాలు కురవడంతో అంత బాగా దెబ్బతిన్నది. మండలం లోని పత్తి పంటలు ఎక్కువగా నష్టం వాటిల్లింది.

- ఎర్రబారిన పత్తి పంట

భారీ వర్షాల వల్ల పంట ఎరుపు రంగ మారుతుంది. పొలాల్లో నీరు చేరి పంట దెబ్బతింటుంది. ఇప్పటికే ఎకరాకు 15 వేల రూపాయలు ఖర్చు చేసిన రైతులు ఉన్న పంటను కాపాడుకునేందుకు అదనంగా రూ.10 వేలు ఖర్చు చేయాల్సిన పరిస్థితిలో ఏర్పడ్డాయి. మొక్కల్లో బలం లేక దిగుబడి పూర్తిగా



తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చెందుతున్నారు. కౌలు రైతులు చేతి నుంచి డబ్బులు కట్టాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.

- ఎకరానికి రూ.15వేలు ఖర్చు చేశాం
- మొహమ్మద్ సుల్తాన్ సలావుద్దీన్, పత్తి రైతు

ఏడెకరాల్లో పత్తి సాగు చేశా. పంట కోసం భారీగా పెట్టుబడులు పెట్టి ఎకరానికి రూ.15 వేలు చొప్పున ఖర్చు చేశాను. ఇంకా రసాయన మందులను పిచికారి చేయాలి, కలుపు తీయడం చేయాల్సి ఉంది. ఎకరాకు ఇంకా రూపాయలు 10వేల వరకు ఖర్చు చేయాల్సి ఉంది. పెట్టుబడులు పెట్టిన తిరిగి వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. ఎకరానికి కనీసం 10శాతం దిగుబడి వస్తాయి అనుకున్నాము. కానీ సగం కూడా వచ్చే అవకాశాలు లేవు. ప్రభుత్వం పత్తి పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి.

## కొండముచ్చు వీరంగం.. ఐదుగురిపై దాడి




జహీరాబాద్ పట్టణంలో మూడు రోజులుగా ఒక కొండముచ్చు వీరంగం సృష్టిస్తోంది. రాంనగర్, శివాలయం, గాంధీనగర్, శాంతినగర్ ప్రాంతాల్లో ఐదుగురిపై దాడి చేసి గాయపరిచింది. బాధితులు జహీరాబాద్ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ కొండముచ్చు బెడదను నివారించడానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను బాధితులు కోరుతున్నారు.

## సైబర్ నేరాలపై పోలీసుల అలెర్ట్.....!

- గూగుల్, ఫోన్ పేలతో జర జాగ్రత్త
- ఉచితాలు, డిస్కౌంట్లకు టెంప్ట్ కావొద్దు
- అత్యాశకు పోతే ఉన్నది పోతదని గుర్తెరగాలి
- ప్రజలకు అవేర్నస్ కల్పిస్తూ ఖాకీల సూపర్ థాట్
- ఒక్క క్లిక్ మీ జీవితాన్నే మార్చుస్తుంది
- తెలంగాణ పోలీస్ కీలక పోస్టర్స్ రిలీజ్
- సైబర్ నేరగాళ్లపై అవగాహన ఉండాలంటూ వార్నింగ్
- 2023తో పోల్చితే 2024లో పెరిగిన కేసులు





**జహీరాబాద్ , నేటిధాత్రి:**
ఝరాసంగం మండల ఎస్ఐ క్రాంతికుమార్ పటేల్ మాట్లాడుతూ డిజిటల్ యుగంలో కరెన్సీ నోట్లతో పనిలేకుండా పోయింది. గతంలో డబ్బులు లేనిదే ఎవరూ బయటకు వెళ్లేవారు కారు. కానీ, నేడు జేబులో రూపాయి లేకుండానే బజారుకు వెళ్తున్నారు. ఏం కొనాలన్నా, తినాలన్నా, తాగాలన్నా డబ్బులతో అక్కర్లేదు. ఎక్కడ చూసిన అన్ని ఆన్ లైన్ పేమెంట్స్. రోడ్డుపై టీ తాగిన, మార్కెట్లో కూరగాయలు తీసుకున్నా స్కాన్ చేసి డబ్బు చెల్లించడం. ఈ రకంగా మనీ ట్రాన్సఫర్స్ చాలా ఈజీ అయిపోయింది. చిన్న గుండు పిన్ను నుంచి కాస్లీ కారు కొనుగోలు చేసేవరకు అంతటా బ్యాంక్ ద్వారా ట్రాన్ జాక్షన్ చేయోచ్చు. “అతి వినయం ధూర్త లక్షణం” అన్నట్టుగా ఎక్కడ మంచి ఉంటుందో అక్కడే చెడు కూడా ఉంటుంది. ఈ క్రమంలోనే ఆన్ లైన్ మోసాలు పెరిగిపోయాయి. సైబర్ నేరగాళ్లు మోపై ఎక్కడ, ఎవరూ ఈజీగా దొరుకుతారు వారిని దోచుకుందాం అని కళ్లు తెరబెట్టి కూర్చున్నారు. ఆఫర్స్, డిస్కౌంట్ పేరుతో అమాయకులను దోచుకుంటున్నారు.నేరగాళ్లు రోజురోజుకు వినూత్న పద్ధతుల్లో కేవలం నిమిషాల వ్యవధిలోనే రూ.లక్షలు కాజేస్తున్నారు. వారి బారిన పడకుండా ఉండాలనే ఉద్దేశంతోహూ(పోలీసులు)హూఅనేక ఝరాసంగం మండల ఆయా గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించినా జనం మోసానికి గురవుతూనే ఉన్నారు. నిరుద్యోగులు, ఉద్యోగులు, మహిళలు, వృద్ధులు ఎక్కువగాహూసైబర్హూమోసాలకు గురవుతున్నారు. ఉద్యోగాలిస్తామని నిరుద్యోగులను, ఆన్లైన్ పెట్టుబడులతో అధిక లాభాలు వస్తాయని చిరుద్యోగులను, రుణ యాప్లతో విద్యార్థులను, సామాజిక మాధ్యమాల వల విసురుతూ డిజిటల్ అరెస్ట్ పేరిట వృద్ధులు, వ్యాపారులను బోల్తా కొట్టిస్తుండటంతో ఏటేటా కేసులు పెరుగుతున్నాయి. 2023 సంవత్సరంతో పోల్చుకుంటే 2024లో సైబర్ నేరాల సంఖ్య రెట్టింపు స్థాయిలో నమోదు అయ్యాయి.హూసైబర్హూక్రైమ్‌ల వల్ల తెలంగాణ వాసులు ప్రతిరోజూ రూ. 5 కోట్ల వరకు కోల్పోతున్నట్లు లెక్కలు ద్వారా తెలుస్తోంది. ఇందులో దాదాపు రూ. 4 కోట్లను క్రిమినల్ సిండికేట్‌లు విదేశాలకు పంపుతున్నట్లు తేలింది. పోలీసు సైబర్ సెక్యూరిటీ విభాగం ఆధ్వర్యంలో ఎన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఫలితం లేకుండా పోతుంది.సైబర్ నేరం జరిగిన తర్వాత మొదటి కొన్ని గంటల ప్రాముఖ్యతను అధికారులు నొక్కిచెప్పారు. వాటిని ‘గోల్డెన్ అవర్స్‘ అని పోలీసులు చెబుతున్నారు. 2024లో తెలంగాణ బాధితులుహూసైబర్ క్రైమ్హూవల్ల రూ.2,000 కోట్లకు పైగా నష్టపోయినట్టు తేలింది. కొన్ని సందర్భాల్లో, సైబర్ అధికారులు.. కోట్లాది రూపాయలను రికవరీ చేయగలిగారు, అయితే విజయవంతమైన అన్ని కేసులలో కీలకమైనది గోల్డెన్ అవర్స్‌లో నివేదించబడినవి. ఓ బాధితుడు రూ. 70 లక్షలు పోగొట్టుకున్నాడు, ఆ వ్యక్తి రూ. 15 లక్షలు మాత్రమే తిరిగి పొందగలిగాడు. అయితే అతను కీలకమైన మొదటి కొన్ని గంటల్లో సంఘటన గురించి నివేదించనందున తక్కువ వచ్చినట్లు అధికారి వెల్లడించారు. అతనుహూపోలీసుహూఫిర్యాదును దాఖలు చేయడానికి 10 రోజులు పట్టింది, దానిని వెబ్‌సైట్‌లో నివేదించి, సైబరాబాద్ పోలీసు కమిషనర్హూసైబర్హూసెక్యూరిటీ విభాగానికి వెళ్లాడు. సైబర్ బాధితులు లేదా టోల్-ఫ్రీ నంబర్ 1930కి కాల్ చేయాలని అధికారులు తెలిపారు.ఈ నేపథ్యంలోనే తెలంగాణ పోలీసులు ప్రజల్నీ అలెర్ట్ చేసింది. ఒక్క క్లిక్ తో మీ జీవితాన్ని మార్చేస్తుంది.. అనే పేరుతో ఖాకీలు పోస్టర్స్ రిలీజ్ చేశారు. మీ అకౌంట్ లో డబ్బులు పడ్డాయా అంటూ ఫోన్ కాల్స్, మెసేజ్ లు, ఈ మెయిల్స్ ద్వారా ఫేక్ లింక్ లు పెట్టి సైబర్ మోసాలకు పాల్పడుతున్నారని హెచ్చరించారు. అత్యాశతో మీరు చేసే క్లిక్ ద్వారా మీ ఖాతాలోని డబ్బు మాయం అయ్యే ప్రమాదం ఉందని సూచించింది. మీకిష్టమైన వాటిని చూపించి తక్కువ ధరకు ఆ వస్తువులు వస్తున్నాయంటే మిమ్మల్నీ బోల్తా కొట్టించే ప్రమాదం లేకపోలేదంటూ మన పోలీసులు జనాన్ని మేలుకొలుపుతున్నారు. అత్యాశకు పోతే అనర్థాలకు దారితీసే ప్రమాదాలు ఉన్నట్లు పోస్ట్ ద్వారా అప్రమత్తం చేస్తున్నారు. ఆఫర్స్, డిసౌంట్స్ పై మీరు తెలుసుకొని, వెనుకా, ముందు ఆలోచించి

## బతుకమ్మ దసరా ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలి ఎమ్మెల్యే జి ఎస్ ఆర్



**భూపాలపల్లి, నేటిధాత్రి:**

ఈ నెల 21 నుండి ప్రారంభమయ్యే బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో బతుకమ్మ సంబురాలు, దసరా ఉత్సవాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుతో కలసి రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ పండుగ రాష్ట్ర ప్రజల సాంప్రదాయ, సంస్కృతికి ప్రతీక అని, పూల పండుగ అని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 9 రోజులు జరుగనున్న నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా మహిళలు వివిధ రకాల పూలతో బతుకమ్మలు తయారు చేసి అత్యంత భక్తిశ్రద్ధలతో పూజిస్తారని, బతుకమ్మలు ఆడిన తదుపరి చెరువుల్లో నిమజ్జనం చేస్తారు కాబట్టి గ్రామాలు, మండలాలు, మున్సిపాలిటీ పరిధిలో బతులమ్మ ఘాట్లు గుర్తించి విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని సూచించారు. అన్ని శాఖల ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రహదారులు, వీధి లైటింగ్, తాగునీరు, పరిశుభ్రత, భద్రతా చర్యలు, వైద్య సేవలు వంటి అన్ని సౌకర్యాలను ముందుగానే సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మహిళలు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొనే ఈ వేడుకల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. ముఖ్యంగా అన్ని గ్రామాల్లో, భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లోని ముఖ్యమైన కూడళ్లను అందంగా తీర్చిదిద్దాలని సూచించారు. గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ సెక్రటరీలు స్పెషల్ డ్రైవ్ చేపట్టి సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, వీధులలో, ప్రధాన కూడళ్లలో వీధిలైట్ల వెలిగేలా చూడాలని తెలిపారు. దసరా ఉత్సవాల ముగింపు రోజైన అక్టోబర్ 2న జిల్లా కేంద్రంలోని డా బిఆర్ అంబేద్కర్ క్రీడా మైదానంలో జరిగే వేడుకలకు సాంస్కృతిక సారథి కళాకారులచే కళాజాత నిర్వహించాలని డిపిఆర్వో ను ఆదేశించారు. అలాగే విద్యుత్, మంచినీటి సరఫరా, పారిశుధ్యం, భద్రత, ఆరోగ్య కేంద్రాలు, అగ్నిమాపక, ట్రాఫిక్ నియంత్రణ, ఫుడ్ కోర్ట్ ఏర్పాటు వంటి అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. అవసరమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసులకు సూచించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ప్రజలు దసరా ఉత్సవాలను ఘనంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు ముందుగానే పూర్తిచేయాలని సూచించారు. అక్టోబర్ 2వ తేదీన దసరా ముగింపు వేడుకలకు డా బిఆర్ అంబేద్కర్ మైదానంలో నిర్వహించడం జరుగుతుందని, వీక్షించేందుకు వచ్చే ప్రజలకు కుర్చీలు ఏర్పాటు చేయాలని సింగరేణి అధికారులకు సూచించారు. ఉత్సవాలు అందరికీ ఆనందాన్ని పంచేలా విజయవంతంగా నిర్వహించడమే మనందరి లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. బతుకమ్మ నిమజ్జన ప్రాంతాలను గుర్తించి రక్షణ ఏర్పాట్లు చేయాలని మున్సిపల్, పంచాయతి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఎఎస్పీ నరేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, సింగరేణి ఎస్ ఓ టు జిఎం కవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల కు, చేయూత పెన్షన్ దారులకు వెంటనే పెన్షన్ పెంచాలి.



▶▶ పెన్షన్ దారులను మోసం చేసిన రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలి

▶▶ పెన్షన్ దారులతో ఝరాసంగం తహసీల్దార్ కార్యాలయం ముందు మహాధర్నా నిర్వహించిన ఎం ఆర్ పి ఎస్ , వీ హెచ్ పి ఎస్ నాయకులు.

▶▶ వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కో కన్వీనర్ రాయికోటి నర్సిములు

**జహీరాబాద్, నేటిధాత్రి:**

ఝరాసంగం సెప్టెంబర్ 15 కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన ప్రకారం వికలాంగులకు 6000/- మరియు చేయుత పెన్షన్ దారులకు 4000/- వెంటనే పెన్షన్ పెంచాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కో కన్వీనర్ రాయికోటి నర్సిములు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నర్సిములు మాట్లాడడం జరిగింది. వికలాంగులకు మరియు వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, చేనేత కార్మికులకు, బీడీ, గీత కార్మికులకు మరియు కండరాల క్షీణత 15000/- పెన్షన్ పెంచాలని డిమాండ్ చేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వికలాంగులకు 4000 /-నుండి 6000,/-మరియు చేయూత పెన్షన్ దారులకు 2000/- నుండి 4000 /-ఇస్తానని ఎన్నికలో హామీ ఇచ్చి ఇప్పటికి రేవంత్ రెడ్డి సర్కార్ అధికారం లోకి వచ్చి 21 నెలలు గడిచిపోయిన ఇప్పటివరకు వారికి పెన్షన్ పెంచలేదని విమర్శించారు. పెన్షన్ పెంచకుండా నిర్లక్ష్యం చేస్తున్న రేవంత్ రెడ్డి తీరుకు నిరసనగ తహసీల్దార్ కార్యాలయం వికలాంగుల హక్కుల పోరాట సమితి ( వి హెచ్ పి ఎస్ ) మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ( ఎం ఆర్ పి ఎస్ ) ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు పెన్షన్ దారులతో మహాధర్న నిర్వహించడం జరిగింది. తదనంతరం డిప్యూటీ తహసీల్దార్ కర్ణాకర్ రావు కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో పెన్షన్ పెంచాలని అనేక రకాలుగా పోరాటం చేస్తూనే ఉన్నాము. పెన్షన్ దారులకు వెంటనే పెన్షన్ పెంచాలని తమరు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని కోరడం జరిగింది, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీత, నేత, బీడీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కుప్పా నగర్ నర్సిములు, వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు శోభరాణి సావిత్రి, బిస్మిల్లా, ఖాదర్ అల్లి గినియర్ పల్లి నబీ, నాగమ్మ, గుండమ్మ నిర్మలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ పట్టణ కమిటీని సన్మానించిన గౌడ జర్నలిస్టులు



**నర్సంపేట, నేటిధాత్రి:**

వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణ గౌడ సంఘం నూతన కమిటీని నర్సంపేట గౌడ జర్నలిస్టులు సన్మానించారు. గౌడ పట్టణ కమిటీని ఇటీవల ఎన్నుకోగా పట్టణ గౌడ జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం అధ్యక్షుడు కోల వెంకటేశ్వర్లు గౌడ్ ,ప్రధాన కార్యదర్శి మద్దెల శ్రీనివాస్ గౌడ్ తో పాటు కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అధ్యక్షుడు కోల వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తులు, సంఘం అభివృద్ధి కోసం ప్రతీ ఒక్క గౌడబిడ్డ పాటుపడాలని కోరారు. నర్సంపేట పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో అక్టోబర్ 4 నుండి 7 వరకు కంఠమహేశ్వర స్వామి సూరమాంబదేవి, రేణుక ఎల్లమ్మతల్లి జమదగ్ని బోనాల మహోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవ కార్యక్రమాలను విజయవంతం చేయాలని వెంకటేశ్వర్లు గౌడ్ పిలుపునిచ్చారు.

▶▶ గౌడ జర్నలిస్టులకు సన్మానం..

నర్సంపేట పట్టణ జర్నలిస్టులను నూతనంగా ఎన్నికైన నర్సంపేట పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ గౌడ సంఘం ఉపాధ్యక్షుడు గాదగోని సాంబయ్య గౌడ్, ఆర్థిక కార్యదర్శులు నాతి సదానందం గౌడ్, గిరగాని కిరణ్ గౌడ్, డైరెక్టర్లు తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్, మొగలగాని సురేష్ గౌడ్, వేముల కృష్ణ గౌడ్, గిరగాని రమేష్ గౌడ్, నాగెల్లి ప్రమోద్ గౌడ్, చుక్క రవి గౌడ్, సంఘ సభ్యులు తాళ్ళపెల్లి చంద్రమౌళి గౌడ్, తాబేటి లక్ష్మణ్ గౌడ్, కోల చరణ్ గౌడ్, జర్నలిస్టులు కారుపోతుల విజయ్ కుమార్ గౌడ్, రడం శ్రీనివాస్ గౌడ్, బుర్ర వేణు గౌడ్, కందుల శ్రీనివాస్ గౌడ్, జూలూరి హరిప్రసాద్ గౌడ్, తడుక రమేష్ గౌడ్, వడ్లకొండ పవిత్రన్ గౌడ్, వడ్లకొండ రాజ్ కుమార్ గౌడ్, కొయ్యడి సనత్ గౌడ్, గోపగాని శోభన్ గౌడ్, బండారి సుమంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కంఠమహేశ్వర స్వామి కళ్యాణానికి ఆహ్వానం

▶▶ ఎమ్మెల్యే దొంతికి కలిసిన పట్టణ గౌడ సంఘం.



**నర్సంపేట, నేటిధాత్రి:**

నర్సంపేట పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న కంఠమహేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ సందర్భంగా ఆ సంఘ నాయకులు స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి ఆహ్వానం పలికారు. నర్సంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గౌడసంఘ నాయకులు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. నర్సంపేట గౌడ పారిశ్రామిక సంఘం ఆధ్వర్యంలో అక్టోబర్ 4వ నుండి 7 వరకు నిర్వహించే శ్రీ కంఠమహేశ్వరస్వామి, సూరమాంబ, రేణుకఎల్లమ్మ తల్లి, వనంమైసమ్మ ఉత్సవాలకు రావాల్సిందిగా ఆహ్వానించారు. కంఠమహేశ్వర స్వామి దేవాలయానికి వెళ్లే సీసీ రోడ్డు నిర్మాణం పనులను చేయించాలని కోరడంతో తక్షణమే ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కోల వెంకటేశ్వర్లు గౌడ్, ప్రధాన కార్యదర్శి మద్దెల శ్రీనివాస్ గౌడ్ ,మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, ఉపాధ్యక్షులు గాధగోని సాంబయ్య గౌడ్, ఆర్థిక కార్యదర్శులు నాతి సదానందం గౌడ్, గిరగాని కిరణ్ గౌడ్ డైరెక్టర్లు. తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మొదలుగాని సురేష్ గౌడ్, వేముల క్రిష్ణ గౌడ్, గిరగాని రమేష్ గౌడ్, నాగెల్లి ప్రసాద్ గౌడ్, చుక్క రవి గౌడ్, గౌడ గీత కార్మికులు తాళ్ల చంద్రమౌళి గౌడ్, పుల్లూరు రవి గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, గిరిగాని మొగిలి, కోయ్యడి కిరణ్ కుమార్ గౌడ్, వేముల సారంగం గౌడ్, కుల పెద్దలుచుక్క కనకయ్య గౌడ్, వేముల ఐలుసమ్మయ్య గౌడ్, గండు స్వామి, దొమ్మటి కుమారస్వామి గౌడ్, తదితరు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తాహసిల్దార్ కార్యాలయం ముట్టడి




**నడికూడ, నేటిధాత్రి:**

వికలాంగులకు, వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, నేత, గీత, బీడీ కార్మికులతో పాటు ఇతర పెన్షన్ దారులందరికీ పెన్షన్ పెరగాలని, నూతన పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి పెన్షన్ వెంటనే మంజూరు కావాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తాహసిల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. పై విషయమై తమతో మనవి చేయునది ఏమనగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగత అసెంబ్లీ ఎన్నికల సమయంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వికలాంగుల పెన్షన్ రూ.4000 నుండి రూ 6000/- పెంచుతామని, అలాగే వృద్ధులు వితంతువులతో పాటు ఇతర పెన్షన్ దారుల పెన్షన్లు రూ. 2000/-నుండి రూ 4000/- పెంచుతామని హామీ ఇచ్చారు. ఎన్నికల మేనిఫెస్టోలో కూడా వాగ్దానం చేశారు. కానీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవీ చేపట్టి 22 నెలలు గడిచినా ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచలేదు. ఇది ఘోరమైన మోసం. ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ వికలాంగులు, వృద్ధులు వితంతువులతో పాటు ఇతర పెన్షన్ దారులకు ఏ మాత్రం సరిపోవడం లేదు. దీని వల్ల వాళ్ళు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. ప్రస్తుత పెన్షన్ వల్ల నెల రోజుల పాటు పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా జీవించే పరిస్థితి కూడా లేదు. అంగవైకల్యం, నిస్సహాయ స్థితి, నిరాదరణ వల్ల ఇప్పటికే ఎన్నో అవమానాలు, అవహేళనలు ఎదుర్కొంటున్న వికలాంగులు, వృద్ధులు, వితంతువులతో పాటు ఇతర పెన్షన్ దారుల యొక్క దీన పరిస్థితిని ప్రభుత్వం అర్థం చేసుకోవాలని కోరుతున్నాం. కనీసం సరియైన తిండి తినడానికి కూడా సరిపోని పెన్షన్ ఇస్తున్న ప్రభుత్వానికి కనీసం మానవత్వం లేదని గుర్తు చేస్తున్నాం. కనుక ఇకనైనా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి వికలాంగుల పెన్షన్ రూ 6000/-అలాగే వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు నేత గీత బీడీ కార్మికులతో పాటు ఇతర చేయూత పెన్షన్ దారుల పెన్షన్ రూ 4000/- పెంచాలని మరియు పూర్తి కండరాల క్షీణత కలిగిన వారికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వలె నెలకు రూ 15000/- పింఛను ఇవ్వాలని అలాగే నూతన పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి పెన్షన్ మంజూరు చేయాలని తమరి ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం అని నడికూడ మండల తహసీల్దార్ పోలేపాక రాణి ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ చిలువేరు సంపత్ మాదిగ, నడికూడ మండల అధ్యక్షులు సుమన్ మాదిగ, కార్యదర్శి మేకల రవి మాదిగ, రంజిత్ మాదిగ, శ్యామ్ మాదిగ, మొగిలి మాదిగ, రాజు, రమేష్, ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓ కార్యాలయంలో ఘనంగా ఇంజనీర్స్ డే



▶▶ ఇంజనీర్ లను సన్మానించిన ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు

**పరకాల, నేటిధాత్రి:**

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇంజనీర్స్ డే సందర్భంగా ప్రముఖ ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని మండలంలో పనిచేస్తున్న పంచాయతీరాజ్ ఏఈ నోముల శ్రీలత హౌసింగ్ ఏఈ పోకల ఆకాంక్షలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా యంపీడీఓ ఆంజనేయులు మాట్లాడుతూ ఇంజనీరింగ్ అంటే కేవలం చదువు మాత్రమే కాదని దేశ అభివృద్ధికి ఒక దిశ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకులు సిహెచ్ శైలశ్రీ, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ కళాశాలల్లో పెండింగ్ ఫీజు రీయింబర్స్




**వనపర్తి, నేటిదాత్రి:**

రాష్ట్రంలో ప్రైవేట్ కళాశాలలో పెండింగ్ లో ఉన్న ఫీజు రియబర్స్ స్కాలర్ షిప్ లు మంజూరు చేయాల ని తెలంగాణ దళిత రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపకులు అధ్యక్షులు గంధం సుమన్ మాదిగ అన్నారు ప్రైవేట్ కాలేజీ లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఓబీసీ వెనుకబడ్డ పేద విద్యార్థులు అన్ని కోర్సులు చదువుకుంటున్నారని అన్నారు రాష్ట్రంలో విద్యాసంస్థల యజమాన్యంతో చర్చలు జరపి విద్యార్థులకు భవిష్యత్తు అందించే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరారు

## పెన్షన్ పెంపు కోసం మహాధర్నా



**రామడుగు, నేటిధాత్రి:**

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం వికలాంగుల పెన్షన్ నాలుగు వేల నుండి ఆరువేలకు పెంచాలని, వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు నేత, గీత, బీడీ కార్మికులతో పాటు మిగితా పెన్షన్ దారుల పెన్షన్ రెండు వేల నుండి నాలుగు వేలకు పెంచాలని డిమాండ్ చేస్తూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) వికలాంగుల హక్కుల పోరాట సమితి (విహెచ్పిఎస్) మరియు చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి (సిపిహెచ్పిఎస్) ఆద్వర్యంలో రామడుగు మండల తాహశీల్దార్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున మహాధర్నాను చేపట్టడం జరిగింది. ఈసందర్భంగా విహెచ్పిఎస్ నాయకులు మర్రి కుమార్ చిమ్మల్ల శ్రీనివాస్, జనార్ధన్ లు మాట్లాడుతూ పెన్షన్ దారులకు ఇచ్చిన మాటకు కట్టుబడిలేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రైతులు రుణమాఫీ, భూస్వాములకు రైతుబంధు ఇచ్చిన రేవంత్ నిస్సహాయ స్థితిలో ఉన్న పెన్షన్ దారుల పెన్షన్లు ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు. దొరలు, భూస్వాములు, సంపన్నుల పక్షాననే రేవంత్ ఉన్నారు తప్ప పేద వర్గాల పక్షాన లేడు అనేది పెన్షన్ దారుల విషయంలో రుజువైందన్నారు. నాలుగు వేల పెన్షన్లు సరిపోక వికలాంగులు, రెండు వేల పెన్షన్లు సరిపోక వృద్ధులు వితంతువులు మరియు ఇతర చేయూత పెన్షన్ దారులు గోస పడుతుంటే రేవంత్ రెడ్డిలో కనీసం చలనం లేదన్నారు . ఏదిక్కు లేని పెన్షన్ దారులకు న్యాయం చేయలేని రేవంత్ రెడ్డికి తెలంగాణను పరిపాలించే అర్హత లేదన్నారు. మాట ఇచ్చి ఇరవై రెండు నెలలు దాటినా ఇంకా నిలబెట్టుకోక పోవడం రేవంత్ రెడ్డి చేసిన ద్రోహానికి నిదర్శనమని, ఇకనైనా తీరు మార్చుకొని తక్షణమే అన్ని రకాల పెన్షన్లు పెంచాలని, నూతన పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పెన్షన్ దారుల సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈనెల 21 నుండి 26 వరకు అన్ని గ్రామ పంచాయితీల వద్ద దీక్షలు చేపడతామని హెచ్చరించారు. పెన్షన్లు పెంచుడో లేదా రేవంత్ దిగిపోవుడో ఏదో ఒకటి తేల్చుకుంటామని హెచ్చరించారు. ధర్నా అనంతరం తహశీల్దార్ రాజేశ్వరికి వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో బెజ్జంకి అనిల్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు, కొత్తూరి రాజన్న మాదిగ, ఎమ్ఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని అంజయ్య, విహెచ్పిఎస్ నాయకులు జట్టిపల్లి రామవ్వ, అమీనా బేగం కవిత జరీనా, శ్రీపాద మహేష్ చారి, జోగిని రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# మరో మూడ్రోజులు భారీ వర్షాలు

**వాతావరణశాఖ హెచ్చరిక**



**హైదరాబాద్, నేటిధాత్రి:**
తెలంగాణలో మరో మూడురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు పడే సూచనలున్నాయని చెప్పింది. మంగళవారం ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని.. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. బుధవారం సిద్దిపేట, రంగారాఎడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ, గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వానలు కురిసే అవకాశం ఉందని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, వరంగల్‌తో పాటు- పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా సిద్దిపేట జిల్లా నారాయణరావుపేట గ్రామంలో 24.5 సెంటీ-మీటర్ల వర్షపాతం నమోదైంది.

# కర్నూలు జిల్లాలో దారుణం

●కాంపౌండ్ వాల్ కూలి విద్యార్థి దుర్మరణం



**కర్నూలు, నేటిధాత్రి:**
కర్నూలు జిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది. కవ్వాడి వీధిలోని ఓ ప్రైవేటు-పాఠశాల గోడ కూలి విద్యార్థి మరణించాడు. వివరాల్లోకి వెళ్తే.. పాతబస్తీలోని కీర్తి ఇంగ్లీస్ మీడియం స్కూల్‌లో రాఖీబ్ (5) ఒకటో తరగతి చదువుతున్నాడు. సోమవారం నాడు అతను స్కూల్‌కు ఆలస్యంగా వచ్చాడు. రాఖీబ్‌తో పాటు ఆలస్యంగా వచ్చిన విద్యార్థులను టీచర్ క్లాస్ బయట కాంపౌండ్ వాల్‌వద్ద నిల్చోబెట్టారు. ఈ క్రమంలో శిథిలావస్థలో ఉన్న కాంపౌండ్ గోడ కూలి విద్యార్థులపై పడింది. ఈ ఘటనలో రాఖీబ్ అక్కడికక్కడే మృతి చెందాడు. మరో ఐదుగురు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన విద్యార్థులను చికిత్స కోసం కర్నూలు ఆస్పత్రికి తరలించారు. ప్రైవేటు స్కూల్ గోడకూలి విద్యార్థి మరణించడం పట్ల మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని కర్నూలు జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రైవేటు-స్కూళ్లలో భద్రతా ప్రమాణాల విషయంలో నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. మృతిచెందిన విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. స్కూల్ యాజమాన్యంతో మాట్లాడి బాలుడి కుటుంబానికి న్యాయం చేస్తానని స్పష్టం చేశారు.

# కడియం శ్రీహరి వెంటనే రాజీనామా చేయాలి

**మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ డిమాండ్**



**హన్మకొండ, నేటిధాత్రి:**
ఎమ్మెల్యే కడియం శ్రీహరికి నీతి ఉంటే రాజీనామా చేయాలి అని మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తున్న మాజీ శాసనసభ్యుడు తాటికొండ రాజయ్యను సోమవారం హనుమకొండలోని వారి ఇంటి వద్ద అక్రమ అరెస్ట్ హౌస్ అరెస్ట్ చేశారు. ఈ నేపథ్యంలో వినయ్ భాస్కర్ తాటికొండ రాజయ్యను ఇంటికి వెళ్లి కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..బీఆర్ఎస్ పార్టీ, కారు గుర్తు పై గెలిచిన కడియం శ్రీహరి పార్టీ మారడం ఏ విలువలకు నిదర్శనమని ప్రశ్నించారు. ఏ మాత్రం నైతికత ఉన్నా కడియం శ్రీహరి రాజీనామా చేసి మళ్లీ ఎన్నికల్లో పోటీ-చేయాలని డిమాండ్ చేశారు. కేవలం కడియం శ్రీహరి రాజకీయ పబ్బం గడుపుకునేందుకే పార్టీ మారాడని, నీతి వాక్యాలు వల్లించే కడియం శ్రీహరి అవినీతి చక్రవర్తి అని విమర్శించారు. బిడ్డ రాజకీయ భవిష్యత్తు కోసం అవకాశమిచ్చి ఆదరించిన కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీకి వెన్నుపోటు పొడిచారని మండిపడ్డారు. కడియం శ్రీహరి ఏ పార్టీలో ఉన్నారన్న విషయంపై ఆయన మాట్లాడుతున్న తీరు ఊసరవెల్లిని మించుతోందని ఎద్దేవా చేశారు. రాజన్న పాదయాత్రకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే హౌస్ అరెస్ట్ చేశారని అన్నారు. ఉప ఎన్నికలు వస్తే స్టేషన్ ఘన్‌పూర్ గడ్డపై గులాబీ జెండా ఖచ్చితంగా ఎగురుతుందని అన్నారు. కడియం శ్రీహరి బూటకపు ఎన్కౌంటర్లు చేసిన నరరూప రాక్షసుడు అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోందని, ప్రజలు కేసీఆర్, బీఆర్ఎస్ పాలనను కోరుకుంటున్నారని అన్నారు.

# ఫీజు బకాయిల పాపం బీఆర్ఎస్‌దే


●నాలుగేళ్ల పాటుచెల్లించకుండా పెండింగ్ ●మండిపడ్డ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్




**హైదరాబాద్, నేటిధాత్రి:**
విద్యార్థులకు ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిల పాపం ముమ్మాటికీ బిఆర్ఎస్‌దేనని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం నాలుగేళ్ల పాటు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించలేదని విమర్శించారు. నాలుగేళ్లు పెండింగ్‌లో ఉంచడం వల్లే ఇప్పుడు ప్రభుత్వంపై భారం పెరిగిందని తెలిపారు. ఫీజులు ఎందుకు చెల్లించలేదో చెప్పాలన్నారు. ఇవన్నీపక్కనెట్టి బురద జల్లుతున్నారని మండిపడ్డారు. పల్లెల్లోనే కాదు.. పట్టణాల్లోనూ భారత రాష్ట్రసమితికి ప్రజల ఆదరణ లేదన్నారు. దుర్గం చెరువుపై కేబుల్ బ్రిడ్జి నిర్మాణం తప్ప.. తెలంగాణకు ఆ పార్టీ చేసిందేమీ లేదని ఆక్షేపించారు. కేటీఆర్ భాష, సంస్కృతి బాగాలేదని.. సీఎంపై వ్యక్తిగత దూషణలు సరికాదన్నారు. యూరియా విషయంలో భారత రాష్ట్ర సమితి దుష్ప్రచారం చేస్తోందని ఆది శ్రీనివాస్ మండిపడ్డారు. సరిపడా యూరియాను ఇవ్వని కేంద్రాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. రైతుల పక్షాన మోదీని, కేంద్రాన్ని భారత రాష్ట్ర సమితి నేతలు ఎందుకు నిలదీయడంలేదని ప్రశ్నించారు. అవినీతి కేసుల్లో ఇరుక్కున్న ఆ పార్టీ నేతలు భాజపాకు భయపడుతున్నారని ఆరోపించారు. కేంద్రాన్ని ప్రశ్నిస్తే.. కేసులు బిగుసుకుంటాయని భారత రాష్ట్ర సమితిలో భయం పట్టుకుందని వ్యాఖ్యానించారు.

# మేధా పాఠశాల మూసివేత

**సమాచారం తెలియక తల్లిదండ్రుల ఆందోళన**




**హైదరాబాద్, నేటిధాత్రి:**
అల్ప్రాజోలం తయారీ కేసులో సికింద్రాబాద్ బోయిన్‌పల్లిలోని మేధా పాఠశాలను అధికారులు ఆదివారం సీజ్ చేశారు. ఈ సమాచారం తెలియక సోమవారం విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి పాఠశాలకు వచ్చారు. పాఠశాల సీజ్ అయినట్లు కనీసం సమాచారం కూడా ఇవ్వలేదని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. టీసీ ఇస్తే ఇతర పాఠశాలలో చేర్పించుకుంటామని తెలిపారు. పాఠశాలలో మత్తు పదార్థాలు తయారు చేయడం దారుణమన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విద్యాశాఖ అధికారులు ప్రత్యామ్నాయ మార్గం చూపించాలని కోరారు. ఇప్పటికే పాఠశాలకు 70 శాతం ఫీజులు చెల్లించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం విద్యార్థుల భవితవ్యం అగమ్యగోచరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన మలేల జయప్రకాశ్‌గౌడ్(39) హైదరాబాద్ ఓల్డ్ బోయిన్‌పల్లి సాయికాలనీలో నివాసం ఉంటున్నాడు. అదే ప్రాంతంలో మేధా పేరుతో పాఠశాల నిర్వహిస్తున్నాడు. డబ్బు సంపాదించాలనే ఆశతో అల్ప్రాజోలం తయారీ దందాకు తెరలేపాడు. తయారీ ఫార్ములాను గురువారెడ్డి అనే వ్యక్తి ఇచ్చాడు. స్కూలు రెండో అంతస్తులోని రెండు గదుల్లో పరికరాల సాయంతో తయారుచేసి, మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూరు మండలంలోని వివిధ ప్రాంతాల్లోని కల్లు దుకాణాలకు సరఫరా చేస్తున్నాడు. ఈ సమాచారం అందుకున్న ఈగల్ బృందం శనివారం ఆకస్మిక తనిఖీలు చేసింది. జయప్రకాశ్‌గౌడ్, అతడికి సహకరిస్తున్న బోయిన్‌పల్లికి చెందిన పెంటమోల్ ఉదయ్ సాయి(23), గౌ-టె- మురళి(23)లను అదుపులోకి తీసుకుంది. ఆదివారం అధికారులు పాఠశాలను సీజ్ చేశారు.

# పకడ్బందీగా వీధి దీపాల నిర్వహణ





●సోలార్ పవర్‌పై సాధ్యాసాధ్యాల పరిశీలన
●ఐఐటి సంస్థలతో ఆడిటింగ్ జరిపేలా చర్యలు
●పెద్ద కంపెనీల నుంచి టెండర్ల ఆహ్వానం
●అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశం

**హైదరాబాద్, నేటిధాత్రి:**
వీధిదీపాల నిర్వహణ కోసం పెద్ద కంపెనీల నుంచి వెంటనే టెండర్స్ పిలవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. సోమవారం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మున్సిపల్, పంచాయతీ రాజ్, జీహెచ్ఎంసీ అధికారులతో సీఎం రేవత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహిచారు. ఈ సమావేశంలో అధికారులకు పలు అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశర చేశారు. వీధి దీపాలకు సోలార్ పవర్‌ను వినియోగించడంపైన సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సూచించారు. ఐఐటీ లాంటి సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని మార్గనిర్దేశర చేశారు. రాష్ట్రంలోని అన్ని వీధిదీపాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేయాలని ఆదేశించారు. ఏఐతో ఎప్పటికప్పుడు విశ్లేషణ చేయాలని సూచించారు. గ్రామాల్లో వీధిదీపాల నిర్వహణను గ్రామ పంచాయతీకి అప్పగించాలని మార్గనిర్దేశర చేశారు .రాష్ట్రంలో వీధిదీపాల ఏర్పాటు, నిర్వహణలో సమూల మార్పులు తీసుకురావాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేమ నరేందర్‌రెడ్డి, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్, పంచాయతీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్, మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి, కోర్ అర్బన్ ఏరియా మున్సిపల్ సెక్రటరీ ఇలంబర్తి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌తో పాటు అనేక ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో వీధిదీపాల ఏర్పాటు, నిర్వహణ కోసం పెద్ద కంపెనీల నుండి టెండర్లను పిలవాలని సూచించారు. దీనివల్ల పారదర్శకత పెరిగి, సేవల నాణ్యత మెరుగుపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే, వీధిదీపాల కోసం సౌరశక్తి వినియోగం సాధ్యాసాధ్యాలను లోతుగా పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. వీధిదీపాల పనితీరును నిర్ధారించడానికి ఐఐటీ వంటి ప్రతిష్టాత్మక సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని సీఎం ఆదేశించారు. అంతేకాకుండా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని వీధిదీపాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేసి, కేంద్రంగా పర్యవేక్షించే విధానాన్ని రూపొందించాలని సూచించారు. దీని ద్వారా ప్రతి దీపం స్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. వీధిదీపాల నిర్వహణలో ఆధునిక సాంకేతికతను ఉపయోగించాలని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. కృత్రిమ మేధస్సు ద్వారా ఎప్పటికప్పుడు విశ్లేషణ జరిపి, సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కారాలు తీసుకోవాలని సూచించారు. సీఎం రేవంత్ ప్రకారం, గ్రామీణ ప్రాంతాల్లో వీధిదీపాల నిర్వహణను పూర్తిగా గ్రామపంచాయతీలకే అప్పగించాలని నిర్ణయించారు. సర్పంచ్‌లకు దీపాల ఏర్పాటు, నిర్వహణపై పూర్తి అధికారం ఇవ్వబడుతుంది. అయితే, ఈ పనులపై ఎంపీడీవో స్థాయిలో పర్యవేక్షణ ఉండాలని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి వీధిదీపం, ప్రతి పోల్‌పై సర్వే చేయాలని సీఎం ఆదేశించారు. దీని ద్వారా సమస్యలు, లోపాలు, అదనపు అవసరాలను గుర్తించి త్వరితగతిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటు-ందని అన్నారు. వీధిదీపాల వ్యవస్థను ఆధునీకరించడానికి తీసుకుంటున్న ఈ చర్యలు రాబోయే రోజుల్లో రాష్ట్రానికి ఒక మోడల్‌గా నిలుస్తాయని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. పారదర్శక విధానాలు, సాంకేతిక ఆధారిత పర్యవేక్షణ, గ్రామీణ స్థాయి అధికారానికి బాధ్యత కల్పించడం ద్వారా వీధిదీపాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించగలమన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు.



# వృత్తి కాలేజీల బంద్

●ఫీజు రియంబర్స్‌మెంట్‌పై సర్కార్ పరిశీలన
●సీఎం రేవంత్‌తో భట్టి, శ్రీదర్ బాబుల సమీక్ష

**హైదరాబాద్, నేటిధాత్రి:**
ఫీజు రియంబర్స్‌మెంట్‌పై కాలేజీ యాజమాన్యాల తీరుపై ప్రభుత్వం ఆగ్రహంగా ఉంది. కాలేజీల బంద్‌తో డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క, ఐటీశ్యాఖ మంత్రి శ్రీధర్ బాబులు సీఎం రేవంత్‌తో చర్చించారు. ఈ క్రమంలో తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపు అంశం మరోసారి హాట్‌టాపిక్‌గా మారింది. ఈ విషయంలో సీఎం ఏ.రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు కలిసి కీలకంగా చర్చించారు. ప్రభుత్వానికి అందిన సమాచారం ప్రకారం, గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో సిద్ధమైన విజిలెన్స్ రిపోర్ట్‌ను తిరిగి పరిశీలించాలని నిర్ణయం తీసుకున్నారు. ఆ రిపోర్ట్‌లో అనేక ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీలు నాణ్యతా ప్రమాణాలను పాటించకుండా, విద్యార్థులకు సౌకర్యాలు కల్పించకుండా ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని లాభాల కోసం వినియోగించుకున్నట్లు స్పష్టంగా తేలినట్టు తెలుస్తోంది. విద్యార్థి సంఘాలు కూడా ఈ రిపోర్ట్‌ను వెంటనే బహిర్గతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. కాలేజీలు విద్యా ప్రమాణాలను విస్మరించి బకాయిల చెల్లింపుల పేరుతో ప్రభుత్వాన్ని బ్లాక్‌మెయిల్ చేస్తున్నాయంటూ విద్యార్థి సంఘాలు తీవ్రంగా మండిపడుతున్నాయి. నకిలీ సిబ్బందిని చూపించి అనుమతులు పొందడం, సౌకర్యాలు కల్పించకుండా కోట్లు దాచుకోవడం, తనిఖీలు తూతూమంత్రంగానే జరగడం వంటి అంశాలను వారు ప్రస్తావిస్తున్నారు. అంతేకాకుండా, కోట్ల రూపాయల నిధులు కాలేజీ యాజమాన్యాల మధ్య చేతులు మారుతున్నాయంటూ ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం విజిలెన్స్ రిపోర్ట్‌ను సమగ్రంగా పరిశీలిం చేందుకు సిద్ధమవుతోంది. అవసరమైతే అక్రమాలకు పాల్పడిన కాలేజీలపై కఠిన చర్యలు తీసుకోవచ్చని సంకేతాలు ఇస్తోంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపుల చర్చలు ఈసారి ఎటువంటి నిర్ణయానికి దారితీస్తాయో విద్యార్థులు, కాలేజీలు, తల్లిదండ్రులు ఆసక్తిగా గమనిస్తున్నారు.

# పిత్రుపక్షాలకు ప్రసిద్ధం ఈ తీర్థం

●నైమిశారణ్యం సమీపంలో వెలసిన క్షేత్రం
●హత్యహరణ తీర్థంలో ఏటా లక్షల మంది రాక



**లక్నో, నేటిధాత్రి:**
ఈ నెలలో పిత్రుపక్షాలు నడుస్తున్నాయి. పిత్రుదేవతలకు తర్పణాలు వదులుతున్నారు. తిథుల ప్రకారం తద్దినాలు పెట్టని వారు ఈ మాసంలో పెద్దలకు బియ్యం ఇస్తుంటారు. పుష్కరాల సమయంలోనూ నదీ తీరాల్లోనూ, ప్రత్యేకించి గయలో శ్రాద్ధాలు పెడుతారు. కాశీ కూడా ఇందుకు అనువుగా భావిస్తారు. అయితే మరో తీర్థం కూడా ఇందుకు ప్రత్యేకించి ఉంది. మన దేశంలో అనేక ప్రాముఖ్య పుణ్యక్షేత్రాలు, తీర్థయాత్ర స్థలాలు ఉన్నాయి. ఒకొక్క స్థలం ఒకొక్క విశిష్టతని కలిగి ఉంటుంది. అదే విధంగా మన దేశంలో పిత్రుపక్ష సమయంలో ఒక తీర్థయాత్ర స్థలంలో శ్రాద్ధ కర్మలను నిర్వహించడం. తర్పణం విడవడం.. పూర్వీకుల ఆత్మలకు శాంతిని ఇస్తుందని, వారు మోక్షాన్ని పొందుతారని నమ్ముతారు. ఈ ప్రదేశం శతాబ్దాలుగా సంచరిస్తున్న ఆత్మలకు మోక్షానికి మార్గదర్శకంగా పరిగణించబడుతుంది. ఇక్కడే పాండవులు తమ పూర్వీకులకు శ్రాద్ధ కర్మలను నిర్వహించినట్లు- స్థల పురాణం..ఉత్తరప్రదేశ్‌లోని హర్డోయ్ జిల్లాలో ఉన్న హత్య హరణ తీర్థం,పిత్రుపక్ష సమయంలో ప్రపంచానికి , మరణానంతర జీవితానికి మధ్య దూరాన్ని తొలగిస్తుంది. ఈ పవిత్ర స్థలం పూర్వీకులను ఋణం నుంచి విముక్తి, చేయడమే కాదు సంచరించే ఆత్మలకు శాంతిని, మోక్షాన్ని అందించే తీర్థ యాత్రా స్థలంగా యుగయుగాల కాలం నుంచి ప్రసిద్ధి చెందింది. రామాయణం, మహాభారత కాలం నుంచి కొనసాగుతున్న సంప్రదాయాలు ఈ ప్రదేశాన్ని మరింత ముఖ్యమైనవిగా చేశాయి. భూమి మధ్యలో ఉన్న పవిత్ర స్థలం ఈ పుణ్యక్షేత్రం హర్డోయ్ జిల్లాలోని బెనిగంజ్ ప్రాంతంలో ఉంది. ఈ ప్రదేశం భూమి మధ్యలో ఉందని చెబుతారు. పిత్రుపక్ష సమయంలో ఈ ప్రదేశం ప్రపంచానికి , మరణానంతర జీవితానికి మధ్య దూరాన్ని తొలగిస్తుందని నమ్ముతారు. ఇక్కడ చేసే నిర్వహించే శ్రాద్ధ కర్మలు, ప్రార్థనలు నేరుగా పూర్వీకులకు చేరుతాయని నమ్మకం. అందుకే పిత్రు పక్ష సమయంలో ఈ తీర్థయాత్రా స్థలంలో భారీ రద్దీ నెలకొంటుంది. సంచరిస్తున్న ఆత్మలకు శాంతి, మోక్షం ఇచ్చే ప్రదేశం హర్డోయ్ లోని బెనిగంజ్ ప్రాంతంలో ఉన్న హత్యహరన్ తీర్థం ప్రాముఖ్యత రామాయణం, మహాభారతకాలం నాటిది. వేదాల ప్రకారం ఈ ప్రదేశం ఒకప్పుడు శివుడు తపస్సు చేసిన ప్రదేశం. శివ పురాణం ప్రకారం పార్వతి దేవి దాహం తీర్చడానికి.. శివుడు సూర్య భగవానుడికి అర్ఘం ఇస్తూ.. ఆ నీటి ద్వారా ఒక చెరువును సృష్టించాడు. అప్పుడు పార్వతి దేవి ఈ చెరువులోని నీటిని తాగింది. సూర్య గ్రహణం రోజున దానం చేయడం ఫలవంతం.. వేటిని దానం చేయాలంటే.. మహాభారత యుద్ధం తర్వాత పాండవులు యుద్ధంలో మరణించిన తమ కుటుంబ సభ్యులకు ఇక్కడే తర్పణం ఆచరించారు. ఈ ప్రదేశంలో శ్రద్ధా తర్పణం చేయడం వల్ల అసంతృప్త ఆత్మలకు శాంతి, మోక్షం లభిస్తుందని నమ్ముతారు. అదేవిధంగా అయోధ్యకు తిరిగి వచ్చేటప్పుడు బ్రహ్మహత్యా పాపం నుంచి బయటపడటానికి శ్రీరాముడు కూడా ఈ కుండంలో స్నానమాచరిం చాడని నమ్మకం. ఆ తర్వాత ఈ ప్రదేశం మోక్షాన్ని అందించే తీర్థయాత్రగా ప్రసిద్ధి చెందింది. నైమిశారణ్యంతో ముడిపడి ఉన్న ప్రాముఖ్యత ఈ తీర్థయాత్ర స్థలం ఋషుల తపస్సు స్థలం అయిన నైమిశారణ్యానికి సమీపంలో ఉంది. ఇది దీని ప్రాముఖ్యతను మరింత పెంచుతుంది. వేదాలు , పురాణాలలో నైమిశారణ్యాన్ని తపస్సు,జ్ఞాన కేంద్రంగా పరిగణిస్తారు. అందువల్ల హత్య హరణ తీర్థం ఆధ్యాత్మిక, చారిత్రక ప్రాముఖ్యత రెండూ చాలా లోతైనవి. పిత్రు పక్షంలో విశేష ప్రాముఖ్యత పిత్రు పక్ష సమయంలో దేశ విదేశాల నుంచి భక్తులు తమ పూర్వీకులకు తర్పణం, శ్రద్ధా కర్మలను చేయడానికి ఇక్కడకు వస్తారు. ఇక్కడ చేసే దానధర్మాలు , స్నానం పూర్వీకుల ఆశీస్సులను ప్రసాదిస్తుందని నమ్ముతారు.చెరువు చుట్టూ ఉన్న పురాతన చెట్లు- , రాళ్ళు ఇప్పటికీ ఈ ప్రదేశం ప్రాచీనత, దైవత్వానికి నిదర్శనంగా ఉన్నాయి.

# విద్యార్థుల భవిష్యత్ అగమ్య గోచరం

**మంచిర్యాల, నేటిధాత్రి:**
ఫీజు రీయంబర్స్ మెంట్ బ్రాండ్ అంబాసిడర్లం తామేనని సంకలు గుద్దుకున్న కాంగ్రెస్ నేతల నిర్వాకంవల్లే కాలేజీలు మూతపడి లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు నాశనమయ్యే పరిస్థితి ఏర్పడిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. మూసీ సుందరీకరణ, ఫోర్త్ సిటీ-, మిస్ వరల్డ్ పోటీల పేరుతో వేల కోట్లు- ఖర్చు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం 15 లక్షల మందికి పైగా విద్యార్థుల భవిష్యత్తు కనబడటం లేదా? రాష్ట్ర బడ్జెట్ లో నుండి రూ. 8 వేల కోట్ల రూపాయలు చెల్లించలేరా? అంటూ ప్రశ్నించారు. నక్సలైట్లను ఎన్ కౌంటర్ చేయడంపైనా కేంద్ర మంత్రి తీవ్ర స్థాయిలో స్పందించారు. దేశాన్ని రక్షించే ఆర్మీ, చట్టాన్ని కాపాడే పోలీసుల చేతుల్లోనే తుపాకీ ఉండాలి. అట్లా కాకుండా పర్మిషన్ లేకుండా ఎవరి చేతిలో తుపాకీ ఉన్నా సంఘ విద్రోహ శక్తిగానే భావిస్తాం. అందుకే తుపాకీ విడిచి లొంగిపోవాలని కోరుతున్నాం యఅన్నారు. అట్లా కాకుండా తుపాకులతో మేం కాలుస్తూనే ఉంటాం... మీరు మాత్రం చర్చలకు పిలవాల్సిందేనంటే వినే పిరికిపంద ప్రభుత్వం మాది కాదు. నరేంద్రమోదీ ఆధ్వర్యంలో అమిత్ షా నాయకత్వంలో 2026 మార్చి నాటికి మావోయిస్టులను పూర్తిగా నిర్మూలించి తీరుతాం అని స్పష్టం చేశారు. జాతీయ జెండా ఎగరనీయబోమని, ఎన్నికలే జరపనీయబోమని ఏ దేశపోళ్లు అనాలే... మీరే చెప్పాలంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో యూరియా కొరతకు ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమేనన్నారు. సరైన ప్రణాళిక లేకపోవడం, యూరియాను బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నా చర్యల్లేకపోవడంవల్లే ఈ దుస్థితి తలెత్తిందని చెప్పారు. మంచిర్యాల రైల్వే స్టేషన్ వద్ద ఎమ్మెల్సీ అంజిరెడ్డి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథరావులతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు ఇవ్వకపోవడంవల్ల రాష్ట్రంలోని 15 నుండి 20 లక్షల మంది విద్యార్థుల జీవితాలు నాశనమయ్యే పరిస్థితి ఏర్పడింది. గత పదేళ్లపాటు- కేసీఆర్ ఫీజు రీయంబర్స్ మెంట్ ఇయ్యక తిప్పలు పెట్టారు. ఫీజు రీయంబర్స్ మెంట్ కు బ్రాండ్ అంబాసిడర్ మేమేనని ఇన్నాళ్లు సంకలు గుద్దుకున్న కాంగ్రెసోళ్లు 20 నెలలుగా ఆ బకాయిలియ్యకుండా మోసం చేస్తున్నరు. ? కేసీఆర్ కు, మీకు తేడా ఏముంది? పంజాబ్ పోయి చెక్కులిచ్చి బౌన్స్ చేసి తెలంగాణ పరువును బజారున పడేస్తే.... ఈ కాంగ్రెసోళ్లు టోకెన్ల మీద టోకెన్లు ఇస్తూ మోసం చేస్తున్నరే తప్ప పైసా ఇయ్యడం లేదు. కాంగ్రెస్ నమ్మిన పాపానికి పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్లయింది. ఫీజు రీయంబర్స్ మెంట్ పై ఆధారపడి ఈ రాష్ట్రంలో ఏటా 15 లక్షల మందికిపైగా పేద విద్యార్థులు డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ, మెడికల్, ఎంబీఏ, ఎంసీఏ వంటి ఉన్నత కోర్సులను చదువుకుంటున్నరు. నాలుగైదు ఏళ్లుగా ఫీజు రీయంబర్స్ మెంట్ పైసలు చెల్లించకపోతే వాళ్ల పరిస్థితి ఏంది? ఫీజు రీయంబర్స్ మెంట్ ఉందనే ఉద్దేశంతోనే ఉన్నత విద్యా కోర్సుల్లో చేరిన విద్యార్థులు ఇయాళ నడిరోడ్డున పడ్డరు. ఫీజుల కట్టకపోవడంవల్ల కాలేజీలు మెడపట్టి బయటకు నెట్టేస్తున్నయి. ఫోర్త్ సిటీ-, మూసీ సుందరీకరణ, మిస్ వరల్డ్ పోటీ-ల పేరుతో వేల కోట్లు- ఖర్చు చేస్తున్నరు కదా?... పేద విద్యార్థుల కోసం రూ. 8 వేల కట్టలేరా? కాలేజీలు బంద్ అయితే విద్యార్థులు ఎటు- పోవాలి? ఏం చదువుకోవాలి? వాళ్ల భవిష్యత్తును రోడ్డున పడేస్తారా? అని మండిపడ్డారు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యమంటే? కాలేజీ యాజమాన్యాలకు ఆనాడే చెప్పిన. కాంగ్రెస్ టోకెన్ల పేరుతో మోసం చేస్తదే తప్ప మీ గోడు పట్టించుకోదని. ఆనాడు చర్చలకు వెళ్లి వాళ్ల మాటలు నమ్మి కాలేజీ యాజమాన్యాలు మోసపోయాయి. కాలేజీ యాజమన్యాల్లో కొందరు కాంగ్రెస్ తొత్తులు ఉన్నందునే వాళ్లకు ఈ దుస్థితి ఏర్పడింది. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలి. తక్షణమే ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నట్లు వెల్లడించారు. పేదోడు తెలంగాణలో బతకాలంటే భయమైతుంది. రోగమొస్తే కూడా పట్టించుకునే నాథుడే లేకపాయే... ఆరోగ్యశ్రీ పథకం కూడా మాదేనని జబ్బలు చర్చుకున్న కాంగ్రెసోళ్లు ఆరోగ్యశ్రీ బకాయిలు ఇవ్వకపోవడంతో రోగులను ప్రైవేట్ ఆసుపత్రులకు రానీయ్యడం లేదు. ఆరోగ్యశ్రీ పైసలియ్యనిదే ఆసుపత్రుల్లోకి అడుగు పెట్టనిచ్చేదే లేదని ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రులోళ్లు తెగేసి చెబుతున్నరు. పోనీ సర్కారు దవాఖానా-కై-నా పోదామంటే సూది లేకపాయే, మందు బిళ్లలు కూడా లేకపాయే. మరి ఏం చేయాలే.... పేదోడికి రోగమొస్తే చావాల్సిందేనా? ఇందుకోసమేనా? కాంగ్రెస్ కు ఓటేసి గెలిపించింది? ప్రజా సమస్యలపై కాంగ్రెస్, బీఆర్ఎస్ స్పందించవు. ఏమైనా అంటే కాళేశ్వరం, డ్రగ్స్, ఫోన్ ట్యాపింగ్, గొర్రెల స్కాం అంటూ రచ్చ చేస్తూ ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తున్నయని అన్నారు. రైల్వే స్టేషన్ల అభివృద్ధి పేరుతో అదానీ, అంబానీలకు కట్టబెట్టాలని చూస్తున్నారంటూ కమ్యూనిస్టులు చేసిన వ్యాఖ్యలను మీడియా ప్రస్తావించగా.... అభివృద్ధిపై కాకుండా అడ్డగోలుగా మాట్లాడుతున్నారు కాబట్టే కమ్యూనిస్టులు కాలగర్భంలో కలిసిపోయారు.బదనాం చేయడమే పెట్టు-కున్నరు. ఇకనైనా కేంద్రాన్ని బదనాం చేయడం పక్కనపెట్టి యూరియా విషయంలో రైతులు పడుతున్న బాధను అర్థం చేసుకుని ప్రణాళిక ప్రకారం పంపిణీ చేయాలని కోరుతున్నా అని బండి తెలిపారు.

# యూరియా వాడకం తగ్గించండి





●క్యాన్సర్‌కు అదే ప్రధాన కారణం
●యూరియా తగ్గిస్తే 800 నగదు ప్రోత్సాహకం
●కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు ప్రకటన

**అమరావతి, నేటిధాత్రి:**
ఏపీ సీఎం చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. వచ్చే ఏడాది నుంచి యూరియా వాడకం తగ్గించే రైతులకు ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. తగ్గించే ప్రతి కట్టకు రూ. 800 నేరుగా రైతుకు అందిస్తామని చెప్పారు. రైతు నష్టపోకూడదు, ప్రజారోగ్యం బాగుండాలని పేర్కొన్నారు. కలెక్టర్ల సదస్సులో వ్యవసాయ రంగంపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. యూరియా ఎక్కువ వాడటం వల్ల క్యాన్సర్ వస్తుంది. దీని వాడకంపై రైతుల్లో చైతన్యం తీసుకురావాలి. ఏపీలో క్యాన్సర్ టాప్-5 రోగాల జాబితాలో ఉంది. వాడకం ఇలాగే కొనసాగితే క్యాన్సర్‌లో నంబర్-1కి వెళ్లిపోతాం. వచ్చే ఏడాది నుంచి ఎంతవరకు అవసరమో అంతే వినియోగించాలి. మైక్రో న్యూట్రియంట్స్ సప్లిమెంట్స్ కింద ఇవ్వాలి. యూరియా ఎక్కువ వాడితే ఎక్కువ పంట వస్తుందనుకోవడం సరికాదు. దీని అతివాడకంపై పంజాబ్‌ను కేస్ స్టడీగా చూడాలని చంద్రబాబు తెలిపారు. యూరియా వాడితే అధిక దిగుబడి వస్తుందనడం కరెక్ట్ కాదు అన్నారు. దీనికి పంజాబ్‌ను కేసు స్టడీగా తీసుకోవాలని సూచించారు. యూరియాను అవసరం మేరకే వాడాలని తెలిపారు. అయితే, రైతులు వచ్చే ఏడాది నుంచి యూరియా వాడకాన్ని తగ్గిస్తే, ఆ మేరకు ప్రోత్సాహం ఇస్తామని చెప్పుకొచ్చారు. కాగా, ప్రస్తుతం వాడుతున్న యూరియాను తగ్గించే ప్రతి కట్టకు రూ. 800 నేరుగా రైతులకు అందజేస్తామని వెల్లడించారు. మన రైతులు ఎక్కువ ఎరువులు వాడుతున్నారు, దాని వల్ల మిరప పంటను చైనా తిప్పి పంపించిందన్నారు. అలాగే, కొన్ని యూరప్ దేశాలు కూడా మన ఉత్పత్తులపై ధరలను తగ్గిస్తున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలియజేశారు. ప్రజారోగ్యం దృష్ట్యా పంటల్లో యూరియా వినియోగం తగ్గిస్తే మంచిదని చంద్రబాబు అన్నారు. యూరియా వినియోగం తగ్గించే రైతులకు ప్రోత్సాహకాలు అందజేస్తామన్నారు. ఇప్పటికే, ఏపీ క్యాన్సర్‌లో టాప్ 5 స్థానంలో ఉంది.. ఇలాగే, కొనసాగితే క్యాన్సర్‌లో ప్రథమస్థానంలోకి వెళ్తామన్నారు. త్వరలోనే దానికి సంబంధించిన విధి విధానాలను ప్రకటిస్తామన్నారు. పీఎం ప్రణామ్ కింద రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చే సబ్సిడీని రైతులకే ఇచ్చేద్దాం.. ఇక, యూరియా కొరత లేదు.. అవసరమైతే డోర్ డెలివరీ చేద్దామన్నారు. నియోజకవర్గానికో యానిమల్ హాస్టల్ నిర్మాణం చేపట్టాలని సూచించారు. అర్బన్ నియోజకవర్గాలను మినహాయించి 157 నియోజకవర్గాల్లో యానిమల్ హాస్టళ్ల నిర్మాణం చేపట్టాలి అన్నారు. అలాగే, గోశాలల నిర్మాణం వల్ల పశు సంపద రాష్ట్రానికి రిటన్ గిఫ్ట్ ఇస్తోంది.. జీఎస్డీపీ వృద్ధిలో లైవ్ స్టాక్ పాత్ర కీలకం కానుంది. పాడి పరిశ్రమ అనేది చక్కటి ఆదాయ మార్గంగా ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.



# అభివృద్ధి,సంక్షేమం వైపుగా కృషి

●ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా పని
●కలెక్టర్లు స్మార్ట్ వర్క్ అలవాటు చేసుకోవాలి
●స్వర్ణాంధ్రప్రదేశ్-2047 లక్ష్యం కోసం పనిచేయాలి
●కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు నాయుడు

**అమరావతి, నేటిధాత్రి:**
ఓవైపు అభివృద్ధి చేస్తూనే మరోవైపు సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రజలు తమపై చూపిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటామని చెప్పారు. రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో సీఎం మాట్లాడారు. కొత్తగా వచ్చిన కలెక్టర్లకు ప్రజల తరఫున చంద్రబాబు అభినందనలు తెలిపారు. పాత కలెక్టర్లు కూడా తమ పనితీరును నిరూపించుకోవాలన్నారు. జిల్లా రూపు రేఖలు మార్చే అవకాశం కలెక్టర్లకు ఉంది. పాలసీ ఇవ్వడమే కాదు.. అమలు చేయడం ముఖ్యం. పేదరిక నిర్మూలన లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇంతకుముందు హార్డ్‌వర్క్ ఉండేది. ఇప్పుడు స్మార్ట్ వర్క్ చేయాలని సూచించారు. ఎకో సిస్టమ్ తయారు చేయాలి. భారత్‌ను ప్రథమ స్థానంలో నిలపాలి. మోదీ ప్రధాని అయ్యాక 11వ ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్.. నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తయారైంది. స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు పూర్తయ్యే సమయానికి మన దేశం అగ్రస్థానానికి చేరుకుంటుంది. నిర్దిష్టమైన ఆలోచనతో ముందుకెళ్తే ఏదైనా సాధించగలుగుతాం అన్నారు. 1991కి ముందు సంస్కరణలు రాలేదు. అప్పుడు ఆర్థిక వృద్ధి రెండు లేదా మూడు శాతం ఉండేది. దేశ వృద్ధి రేటును చూసి అప్పుడు కొందరు ఎగతాళి చేసేవారు. టెక్నాలజీపై మాట్లాడితే అవహేళన చేశారు. సంస్కరణలపై మాట్లాడితే చాలా మంది వద్దన్నారు. ఆనాడు సంస్కరణలు వద్దన్న రాజకీయ పార్టీల మనుగడే ఇప్పుడు లేకుండా పోయింది. కేంద్ర ప్రభుత్వం నిర్దిష్టమైన విధానంతో వికసిత్ భారత్-2047 తయారు చేసింది. మనం కూడా స్వర్ణాంధ్రప్రదేశ్-2047 రూపొందించాం.. ఇది అధికారులకు భగవద్గీత, బైబిల్, ఖురాన్ కావాలి. ప్రపంచంలో తెలుగువాళ్లు అగ్రస్థానంలో ఉండాలనేదే నా ఆలోచన. సామాజిక న్యాయాన్ని పరిగణిస్తూ సమర్థతకు పెద్దపీట వేస్తున్నాం. డబుల్ ఇంజిన్ సర్కార్.. డబుల్ డిజిట్ గ్రోత్ లక్ష్యంతో పనిచేస్తున్నాం. ప్రస్తుతం వృద్ధిరేటు-10.5 శాతంగా ఉంది. 15 శాతం వృద్ధిరేటు సాధించగలగాలి. 2029 నాటికి రూ.29 లక్షల జీఎస్డీపీ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. అప్పటికి రూ.4.67లక్షల తలసరి ఆదాయం లక్ష్యంగా మనం పనిచేయాలి. ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు పీ4 తీసుకొచ్చాం. ప్రధాని, సీఎం తర్వాత కలెక్టర్లే అత్యంత కీలకమైన వ్యక్తులు. ప్రభుత్వ విధానాలను సక్రమంగా అమలు చేసే బాధ్యత కలెక్టర్లదని చంద్రబాబు అన్నారు.

# వాట్సప్ గవర్నెన్సు ద్వారా పౌరసేవలు



●సాంకేతికతను ప్రజలకు చేరువచేశాం
●ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేస్తేనే ఫలితాలు
●సమర్థ నీటి నిర్వహణతో రిజర్వాయర్లు నింపాం
●కలెక్టర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

**అమరావతి, నేటిధాత్రి:**
వాట్సప్ గవర్నెన్సు ద్వారా పౌరసేవలు అందిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. టెక్నాలజీ ద్వరా ప్రజలకు పౌరసేవలు చేరువ చేశామని అమన్నారు. సోమవారం సచివాలయంలో కలెక్టర్ల సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో అధికారులకు సీఎం చంద్రబాబు పలు అంశాలపై మార్గనిర్దేశం చేశారు. పాలనలో మొదటి ఏడాది పరీక్షలు పూర్తి అయిపోయాయని చెప్పుకొచ్చారు. ఇంకా బాధ్యతగా పనిచేయాల్సిన సమయం వచ్చిందని తెలిపారు సీఎం చంద్రబాబు. ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయకపోతే ఫలితాలు రావని పేర్కొన్నారు. సాంకేతికత పెరిగిన దృష్ట్యా స్మార్ట్ వర్క్ చేయాల్సిందేనని ఆదేశించారు. ఏఐ, డేటా లేక్ వంటి వాటి ద్వారా సమన్వయం చేసుకుంటూ వెళ్లాలని సూచించారు. పథకాలు, కార్యక్రమాల అమలు కోసం ఆర్టీజీఎస్ సేవలను ఉపయోగించుకోవాలని మార్గనిర్దేశర చేశారు. విజన్ రూపొందించి దానికి నిధులు కేటాయించక పోతే ఇబ్బందులు వస్తాయని చెప్పుకొచ్చారు. సంపద సృష్టించి ఆదాయాన్ని పెంచి సంక్షేమం అమలు చేస్తామని చెప్పామని.. అదే విధంగా సూపర్ సిక్స్‌ను సక్సెస్ చేశామని ఉద్ఘాటించారు. దేశంలోనే అతిపెద్ద సంక్షేమ పథకంలో భాగంగా 64 లక్షల మంది లబ్ధిదారులకు పెన్షన్ ఇస్తున్నామని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు. తల్లికి వందనం ద్వారా చదువుకునే ప్రతి విద్యార్థికి ఆర్థికసాయం చేస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఏడుగురు పిల్లలు ఉన్న తల్లికి కూడా ఈ పథకాన్ని వర్తింప చేశాం. ఆ కుటుంబాల్లో సంతోషం వ్యక్తం అవుతోంది. ?విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలలకు వెళ్లే పరిస్థితులు వచ్చాయి. ఉచిత బస్సు అమలు చేయలేమని కొందరు విమర్శించారు... కానీ స్త్రీశక్తి పథకం సఫలమైందని బాబు అన్నారు. 50 శాతం మహిళలను వంటింటికే పరిమితం చేస్తే వారి శక్తియుక్తులు వృథా అవుతున్నాయి. పనిచేయగల వారిని సమర్థంగా వినియోగించుకుంటే జీఎస్డీపీ పెరుగుతుంది. ఉచిత బస్సు ప్రయాణం - స్త్రీశక్తి పథకం ఆర్థిక వ్యవస్థలో చాలా మార్పు తెస్తుందన్నారు. ఈ పథకం అమలు తర్వాత 90 శాతం మేర ఆర్టీసీలో ఆక్యుపెన్సీ పెరిగింది. ఈ సందర్భంగా ఆర్టీసీ అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలుపుతున్నట్లు వెల్లడించారు. దీపం- 2 పథకం ద్వారా.. ఏడాదికి ఉచితంగా మూడు సిలిండర్లు ఇస్తున్నామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. అన్నదాత సుఖీభవ ద్వారా మొదటి విడతలో రూ.7 వేలు ఇచ్చాం. మూడు విడతల్లో రూ.20 వేలు ఆర్థిక సాయం అందిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఆటో డ్రైవర్లకు కూడా రూ.15 వేలను అక్టోబరు 1 తేదీన ఇస్తాం. పీపీపీ విధానంలో పోర్టులు, ఇన్‌ఫ్రా పెరిగింది. ఆర్థిక అసమానతలు పెరుగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిదీ. సమాజంలోని అన్ని ప్రాంతాల్లోనూ అవకాశాలు రావాలి... ప్రతిఫలాలు అందాలి. గతంలో రాయలసీమ అత్యంత గడ్డు పరిస్థితిని ఎదుర్కొనే ప్రాంతం.. ఇప్పుడు కోనసీమతో సమానంగా ఉంది. ప్రపంచంలోని నలుగురు ఐటీ నిపుణుల్లో ఒకరు భారతీయుడైతే.. అందులో ఏపీవాళ్లే ఎక్కువ ఉన్నారని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు.రాయలసీమలో డ్రిప్ ఇరిగేషన్ లాంటి విధానాలతో సమర్థనీటి నిర్వహణ ద్వారా మంచి ఫలితాలు సాధించామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. పట్టిసీమతో డెల్టాలో వాడే కృష్ణానీటిని పొదుపు చేసి శ్రీశైలం ద్వారా రాయలసీమకు నీళ్లు ఇవ్వగలిగాం. ప్రస్తుతం హంద్రీనీవా ప్రధాన కాలువను వంద రోజుల్లో పూర్తి చేసి కుప్పం వరకూ కృష్ణా నీళ్లు తీసుకెళ్లాం. గోదావరిలో వేలాది టీఎంసీల నీళ్లు సముద్రంలోకి వృథాగా పోతున్నాయి. సమర్థ నీటి నిర్వహణతో రిజర్వాయర్లు నింపాం. వాణిజ్య పంటల విషయంలోనూ సరైన సమయానికి నిర్ణయాలు తీసుకుని లాభం వచ్చేలా చేయాలి. కలెక్టర్లు బ్యూరోక్రాటిక్‌గా కాకుండా మానవీయ కోణంలో నిర్ణయాలు తీసుకుని పాలసీలు అమలు చేయాలన్నారు. ఐదేళ్లలో 25 కలెక్టర్ల కాన్ఫరెన్సులు, 125 కేబినెట్ సమావేశాలు, ఎస్ఐపీబీ సమావేశాలు నిర్వహిస్తాం. ప్రభుత్వం అందించే సేవలన్నిటిలోనూ సంతృప్త స్థాయే కొలమానం అవుతుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. వివిధ జిల్లాల కలెక్టర్లు, సిఎస్ విజయానంద్, మంత్రులు, అధికారులు పాల్గొన్నారు.

# బండి సంజయ్‌పై కేటీఆర్ పరువునష్టం దావా



**హైదరాబాద్, నేటిధాత్రి:**
కేంద్రమంత్రి బండి సంజయ్‌పై పై భారత రాష్ట్రసమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ వేసిన పరువు నష్టం పిటిషన్‌పై కోర్టులో విచారణ జరిగింది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బండి సంజయ్ నిరాధార వ్యాఖ్యలు చేశారని పేర్కొంటూ కేటీఆర్ ఇటీవల పిటిషన్ వేశారు. తనకు బహిరంగ క్షమాపణతో పాటు- రూ.10 కోట్లు చెల్లించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై సిటీ సివిల్ కోర్టు సోమవారం విచారణ జరిపింది. డిసెంబర్ 15న ఈ కేసు విచారణకు హాజరు కావాలని బండి సంజయ్‌కు సమన్లు జారీ చేసింది.

# మరికొందరు ఐఏఎస్,ఐపిఎస్‌ల బదిలీ

## రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈవోగా ధాత్రి రెడ్డి




**అమరావతి, నేటిధాత్రి:**
ఏపీలో పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈవోగా ఏలూరు జేసీ ధాత్రి రెడ్డిని నియమించింది. ఫైబర్‌నెట్ ఎండీగా కృష్ణా జిల్లా జేసీ గీతాంజలి శర్మ, మౌలిక వసతులు, పెట్టుబడుల శాఖ ఎండీగా పాడేరు సబ్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్‌లను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ ఐపీఎస్ రాహుల్ దేవ్ శర్మకు పూర్తి అదనపు బాధ్యతలను అప్పగించారు. ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ డైరెక్టర్, ఏపీఎస్‌బీసీఎల్ ఎండీగా అదనపు బాధ్యతలతో పాటు డిస్టిలరీస్ అండ్ బ్రేవరీస్ కమిషనర్‌గా పూర్తి బాధ్యతలను అప్పగిస్తూ ఎక్సైజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా జీవో జారీ చేశారు.

# నాలాల కబ్జా వల్లనే అకస్మాత్తు వరదలు



●కొట్టుకుపోయిన ఇద్దరికి 5లక్షల చొప్పునపరిహారం
●నగరంలో అనేక చోట్ల ఇలాంటి కబ్జాల వల్లనే ప్రమాదాలు
●మాగంబస్తీలో రంగనాథ్, కలెక్టర్ హరిచందన పర్యటన

**హైదరాబాద్, నేటిధాత్రి:**
భారీ వర్షం నేపథ్యంలో ఆదివారం రాత్రి అఫ్జల్‌సాగర్‌లో ఇద్దరు గల్లంతయ్యారని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. నాలాల కబ్జా వల్లే వరద సమయంలో ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఒక నిర్మాణం కారణంగా నాలాల్లో వరద నీరు అడ్డుపడింది. అఫ్జల్ సాగర్ వద్ద కొన్ని ఇళ్లు తొలగింపునకు నిర్ణయం తీసుకున్నాం. ఇప్పటికే ముగ్గురు గల్లంతయ్యారు.. ఇద్దరు మృతిచెందారు. అన్ని సమస్యల పరిష్కారానికీ హైడ్రా కృషిచేస్తుందని తెలిపారు. అఫ్జల్‌సాగర్ డ్రైనేజీలో ఇద్దరు గల్లంతైన ఘటనలో బాధిత కుటుంబాలకు రూ.5లక్షల చొప్పున నష్ట పరిహారాన్ని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన ప్రకటించారు. గల్లంతైనవారి ఆచూకీ ఇంకా లభించలేదన్నారు. పాత ఇళ్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలని ఆమె ఈ సందర్భంగా సూచించారు. కొన్ని నాలాలపై నిర్మాణాలు ఉన్నాయి.. వాటితో అందరికీ ప్రమాదమేనని హెచ్చరించారు. అఫ్జల్‌సాగర్ పరిధిలో ఉన్నవారికి ఇందిరమ్మ ఇళ్లు ఇప్పిస్తామని ఆమె తెలిపారు. హైదరాబాద్ ఆదివారం రాత్రి భారీ వర్షాలతో వణికిపోయింది. అకస్మాత్తుగా కురిసిన కుండపోత వాన కారణంగా నగరంలోని అనేక ప్రాంతాలు మునిగిపోయాయి. ఫ్లాష్‌ఫ్లడ్స్ కారణంగా రోడ్లు, కాలనీలు వరద నీటితో నిండిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో ఆసిఫ్‌నగర్‌లోని మాంగర్‌బస్తీ ప్రాంతం అతలాకుతలమైంది. వరద నీటికి ఇద్దరు కొట్టుకుపోవడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఆ ఘటనతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. జిల్లా కలెక్టర్ హరిచందన, హైడ్రా కమిషనర్ రంగనాథ్ తక్షణమే రంగంలోకి దిగారు. మాంగర్‌బస్తీ ప్రాంతాన్ని ప్రత్యక్షంగా సందర్శించి, అక్కడి పరిస్థితిని సమీక్షించారు. ప్రజలకు జరిగిన ఇబ్బందులను తెలుసుకొని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు మళ్లీ జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. దీనికి సంబంధించి స్పష్టమైన యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేస్తున్నట్టు వెల్లడించారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మాంగర్‌బస్తీ మాత్రమే కాదు, హైదరాబాద్‌లోని అనేక ప్రాంతాల్లో నాలాలు కబ్జాకు గురయ్యాయని ఆయన పేర్కొన్నారు. అలాంటి కబ్జాలు ఉండటం వల్లే ఫ్లాష్‌ఫ్లడ్స్ రూపంలో విపత్తులు సంభవిస్తున్నాయని గుర్తుచేశారు. మాంగర్‌బస్తీ ఘటన మళ్లీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవడమే హైడ్రా ప్రధాన లక్ష్యమని అన్నారు. హైదరాబాద్‌లో హైడ్రా వ్యవస్థ ప్రాధాన్యత ప్రజలకు ఇప్పుడు బాగా అర్థమవుతోందని రంగనాథ్ వివరించారు. అంతేకాదు, ఈ మోడల్‌ను చూసి ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లోకూడా హైడ్రా తరహా వ్యవస్థ అవసరమన్న డిమాండ్ వస్తోందని తెలిపారు. మాంగర్‌బస్తీ పరిస్థితిపై జిల్లా కలెక్టర్ హరిచందన మాట్లాడుతూ, ఆ ప్రాంతంలో 145 ఇళ్లు నాలాపైనే నిర్మించబడ్డాయని తెలిపారు. స్థానికులు ముందుకొస్తే, వారికి ప్రభుత్వ పథకంలో అందించే ఇందిరమ్మ ఇళ్లకు తరలిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా త్వరితగతిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ కూడా దీనిపై స్పందిస్తూ, మాంగర్‌బస్తీ సమస్యకు వారంరోజుల్లో పరిష్కారం చూపుతామని చెప్పారు. నాలాకు అడ్డుగా ఉన్న నాలుగైదు ఇళ్లను తొలగిస్తామని స్పష్టం చేశారు. అయితే, అన్ని ఇళ్లను తొలగిస్తారని భయపడాల్సిన అవసరం లేదని, ప్రజల ఇళ్లను కూల్చేయాలన్న ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదని ఆయన స్పష్టం చేశారు. మాంగర్‌బస్తీ ఘటనతో ప్రభుత్వ యంత్రాంగం కదిలిపోయింది. నాలాల కబ్జాలు, అనధికార నిర్మాణాలు, వర్షాకాలంలో పునరావృతమయ్యే వరద సమస్యలపై సమగ్ర చర్యలు తీసుకోవాలని అధికారులు తేల్చుకున్నారు. వచ్చే వారాల్లో స్పష్టమైన చర్యలు అమలులోకి వస్తాయని, ప్రజలు నమ్మకంగా ఉండాలని సూచించారు.

# తిరుమ శ్రీవారిని దర్శించుకున్న మారిషస్ ప్రధాని

## నవీన్ చంద్ర దంపతులకు టిటిడి ఘనస్వాగతం

**తిరుమల, నేటిధాత్రి:**
భారత్ పర్యటనలో ఉన్న మారిషస్ ప్రధాని నవీన్ చంద్ర సోమవారం సాయంత్రం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. తొలుత తిరుమల చేరుకున్న ఆయనకు పద్మావతి అతిథిగృహం వద్ద తితిదే అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన తన సతీమణితో కలిసి కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీనివాసుడిని దర్శించుకున్నారు. మారిషస్ ప్రధాని వెంట మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఉన్నారు. సెప్టెంబర్ 9న భారత్ పర్యటనకు విచ్చేసిన మారిషస్ ప్రధాని నవీన్‌చంద్ర.. సెప్టెంబర్ 11న ప్రధాని నరేంద్ర మోదీతో వారణాసిలో భేటీ అయిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా భారత సంతతి ప్రజలు అధికంగా ఉండే మారిషస్‌కు మన దేశం రూ.5,984 కోట్ల ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని ప్రకటించింది. దీంతో పాటు తీర ప్రాంత భద్రత వంటి 7 కీలక ఒప్పందాలను ఆ దేశంతో కుదుర్చుకుంది. భారత్‌లో నవీన్ చంద్ర పర్యటన ఈ నెల 16తో ముగియనుంది.



# పార్టీ మారిన పదిమందిపై వేటేయండి

**హైదరాబాద్, నేటిధాత్రి:**
పార్టీ మారిన 10 ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేసినట్లు బీఆర్ఎస్ నేత జగదీశ్‌రెడ్డి మీడియాకు తెలిపారు. శాసనసభ ప్రాంగణానికి వెళ్లిన ఆ పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు శాసనసభ అదనపు కార్యదర్శి ఉపేందర్‌రెడ్డిని కలిశారు. తమ పార్టీ నుంచి 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరినట్లు ఆధారాలు అందించారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన వారిపై మూడు నెలల్లోపు నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు కూడా చెప్పిందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఇచ్చిన వివరణను అధికారులు మాకు తెలియజేశారు. వారి వివరణపై భారత రాష్ట్రసమితి పార్టీ నిర్ణయం చెప్పాలని మాకు మూడు రోజులు గడువు ఇచ్చారని అన్నారు. మేం సుప్రీంకోర్టుకు వెళ్ళడంతో ఎమ్మెల్యేల అనర్హతపై మూడు నెలల్లో నిర్ణయం చేయాలని కోర్టు తీర్పు ఇచ్చింది. స్పీకర్ పదిమంది ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చారు. దాంతో కొంతమంది ఎమ్మెల్యేలు 'మేం అమాయకులం, కేసీఆర్‌పైన నమ్మకం ఉంది' అని స్పీకర్‌కు వివరణ ఇచ్చారు. దాంతో స్పీకర్ పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఇచ్చిన సమాధానాన్ని మాకు పంపిస్తూ మూడు రోజుల్లో మమ్మల్ని సమాధానం ఇవ్వాలని కోరారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ఎక్కువ రోజులు సమయం ఇచ్చిన స్పీకర్ మాకు మాత్రం మూడు రోజులే సమయం ఇచ్చారు. స్పీకర్ గడువు ఇచ్చిన మూడు రోజుల్లోనే మేం సమాధానం ఇచ్చాం' అని అన్నారు. మేం పార్టీ మారలేదని, సీఎం దగ్గరకు వెళ్తే మా మెడలో మూడు రంగుల కండువా కప్పారని పార్టీ మారిన ఎమ్మెల్యేలు అమాయకంగా చెప్పారు. వారు అమాయకత్వాన్ని నిరూపించుకునే ప్రయత్నం చేశారు. కానీ కాంగ్రెస్ పార్టీ సభలు, సమావేశాల్లో పదిమంది ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. స్థానికసంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేద్దాం అని పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పోచారం మాటలను ఏఐ ద్వారా ఏమైనా మార్ఫింగ్ చేశారా.. నా నియోజకవర్గంలో సమస్యలు ఉన్నాయంటే సీఎం మా ఇంటికి వచ్చారని పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పోచారం శ్రీనివాస్ రెడ్డికి కేసీఆర్‌పై నమ్మకం ఉంటే కేసీఆర్ ఫోటో, కేసీఆర్ కండువా ఉండాలి కదా..? అభివృద్ధి కోసం సీఎంను కలిసిన పోచారం శ్రీనివాస్ రెడ్డి రాహుల్ గాంధీ, మహేష్ కుమార్ గౌడ్‌ను ఎందుకు కలిశారని ప్రశ్నించారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ 'నేను నియోజకవర్గ అభివృద్ధి కోసం వెళ్తే సడెన్‌గా సీఎం కండువా కప్పారని చెప్పారు. మరి సంజయ్ పేపర్ ప్రకటనల్లో కాంగ్రెస్ నేతలు ఎందుకు ఉన్నారు..? గాంధీ భవన్, కాంగ్రెస్ పార్టీ మీటింగ్స్‌లో పాల్గొంటే అభివృద్ధి ఎట్లా అవుతుంది..? వ్యక్తిగత ప్రయోజనాల కోసం పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ మారారు. మేము తప్పుచేసి పార్టీ మారామని నియోజకవర్గ ప్రజల ముందు ఒప్పుకోవాలి. మేం పార్టీ మారలేదని కేసీఆర్ దగ్గర పిటిషన్ పెట్టుకోండి. నోటీసులు వచ్చాక కేసీఆర్ దగ్గరకు రావాల్సిన పదిమంది ఎమ్మెల్యేలు రేవంత్ రెడ్డి దగ్గరకు ఎందుకు వెళ్లారు..? ఎన్ని చేసినా పదిమంది ఎమ్మెల్యేలు తప్పించుకోలేరు. వాళ్లు దొరికిపోయిన దొంగలు. సీఎం రేవంత్ రెడ్డి మూటలతో దొరికి తప్పించుకున్నారు. మేం తప్పించుకోలేమా అని ఎమ్మెల్యేలు అనుకుంటు-న్నారు. పార్టీ ఫిరాయింపుల చట్టం తెచ్చిందే కాంగ్రెస్ పార్టీ. పదిమంది ఎమ్మెల్యేలు ఇక్కడ తప్పించుకున్నా కోర్టు ముందు తప్పించుకోలేరు' అని అన్నారు. ఉప ఎన్నికలు రావడం ఖాయం. మీకు రాజకీయ భవిష్యత్ లేకుండా ప్రజలు చేయడం ఖాయం. కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ విదేశాల్లో ఉండటంతో వచ్చిన తర్వాత స్పీకర్‌కు ఆధారాలు సమర్పిస్తారు. కోర్టు ఇచ్చిన గడువులోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలి. కోర్టు గడువు ఉన్నందున ఎక్కువ రోజులు సమయం లేదని, మూడు రోజుల్లో చెప్పాలని స్పీకర్ మమ్మల్ని కోరారు. బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఫోటోలను మీడియా మార్ఫింగ్ చేసిందా...? బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పార్టీ మారారు అని మీడియాలో వచ్చింది కదా..? ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సికింద్రాబాద్ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసినా ఇప్పటి వరకు నిర్ణయం తీసుకోలేదు. పదిమంది ఎమ్మెల్యేలపై చర్యలు త్వరగా తీసుకోవాలని మేం కోరుతున్నాం' అని జగదీష్‌రెడ్డి అన్నారు.

# ముందుడి నడిపిస్తున్న మహిళలు

●అభివృద్ధిలో వారిదే అగ్రభాగం ●మహిళా సాధికార కమిటీ ఛైర్‌పర్సన్ పురందేశ్వరి

**తిరుపతి, నేటిధాత్రి:**
మహిళలు అభివృద్ధిని ముందుండి నడిపిస్తున్నారని భాజపా ఎంపీ, పార్లమెంట్ మహిళా సాధికార కమిటీ ఛైర్‌పర్సన్ పురందేశ్వరి అన్నారు. ప్రతిరంగంలోనూ వారు నిర్ణయాత్మక పాత్రపోషిస్తున్నారని అన్నారు. వారు ఏరంగంలోనైనా రాణించగలరని నిరూపిస్తున్నారని అన్నారు. తిరుపతిలో నిర్వహిస్తున్న మహిళా సాధికార కమిటీల జాతీయ సదస్సులో ఆమె ప్రసంగించారు. మారుతున్న సమాజానికి ఈ సమావేశం ఓ నిదర్శనంగా నిలుస్తుందని పేర్కొన్నారు. మహిళలకు సమ న్యాయం, గౌరవ జీవితం ఇచ్చేందుకు ఇలాంటివి ఉపయోగపడతాయని తెలిపారు. వికసిత్ భారత్-2047 సాధనలో మహిళలు ముందుండి నడిపించాలి.



విద్య, వైద్యం, పరిపాలన, వ్యాపార రంగాల్లో రాణించాలి. వృద్ధిలో భాగం కావడం కాదు.. ముందుండి నడిపించాలి. ఆశా కార్యకర్తల నుంచి ఐఏఎస్ వరకు మహిళల సంఖ్య పెరుగుతూ ఉంది. వర్క్ ఫోర్స్‌లో వారి సంఖ్య వృద్ధి చెందుతోంది. వారిని వ్యాపార రంగంలో ప్రోత్సహించేందుకు 70 కేంద్ర, 400 రాష్ట్ర పథకాలు ఉన్నాయి. ప్రస్తుత భారత్ ఆర్థిక వృద్ధిలో మహిళలు కీలక భూమిక పోషిస్తున్నారు. ప్రభుత్వ పథకాలు వారి వృద్ధికి ఉపయోగపడేలా మనందరం కృషి చేయాలి. ఇక్కడ నేర్చుకున్న అంశాలను మీ రాష్ట్రాల్లో అమలు చేయాలి. స్వయం సహాయక సంఘాలు, ప్రజాప్రతినిధులు ఆయా అంశాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి. ప్రతి బాలిక గొప్ప కలలు కనేలా, ప్రతి మహిళా వర్క్‌ఫోర్స్‌లో రాణించేలా కలిసి పనిచేద్దామని పురందేశ్వరి అన్నారు.



# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక



మంగళవారం 16-09-2025 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 21 సంచిక : 145 రూ॥ 6.00




## నేటిధాత్రి 9

NETI DHATHRI

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా

“నేటిధాత్రి 9” యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు

ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

# ఆహ్వానం



పత్రికా రంగంలో “23 వసంతాల” అనుభవం
కలిగిన “నేటిధాత్రి” తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు “నేటిధాత్రి 9” యూట్యూబ్ ఛానల్‌ని
“పాఠక దేవుళ్ళ కోసం ” “ శక్తి బ్రాడ్ కాస్టింగ్స్ ” ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాము.

“నేటిధాత్రి” పత్రికను ఆదరించిన
విధంగానే “నేటిధాత్రి 9”
“ యూట్యూబ్ ఛానల్ ” కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....




మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444





మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999


సంప్రదించవలసిన చిరునామా..

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034

# చర్మాన్ని ప్రకాశవంతంగా మార్చే హోంమేడ్ వెజిటబుల్ ఫేస్ ప్యాక్స్



హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): మీ చర్మం నిస్తేజంగా ఉంటుందా? అందువలన, మీరు చర్మాన్ని ప్రకాశవంతంగా చేసే మేకప్ ఐటమ్స్ పై ఆధారపడుతూ ఉంటారా? ఇదే సమస్యతో ఎక్కువమంది మహిళలు సతమతమవుతున్నారన్న విషయాన్ని తెలుసుకోండి.సన్ డ్యామేజ్, కలుషితమైన గాలి, అనారోగ్యకరమైన జీవనశైలి అలవాట్ల వంటి వివిధ రకాల అంశాల వలన చర్మం యొక్క సహజసిద్ధమైన నిగారింపు అణగారిపోతుంది.డల్ స్కిన్ ప్రాబ్లెమ్ ని తక్షణమే తొలగిస్తామని చెప్పుకునే అనేక బ్రాండ్స్ కి సంబంధించిన బ్యూటీ ప్రొడక్ట్స్ మార్కెట్ లో విరివిగా లభిస్తున్నాయి. అయితే, వాటిలో కొన్ని మాత్రమే చర్మాన్ని సంరక్షించగలుగుతాయని భావించవచ్చు. అన్ని రకాల ప్రొడక్ట్స్ అన్ని చర్మతత్వాలకు సూట్ అవ్వవు. అందువలన, వీటిని వాడటం వలన సైడ్ ఎఫెక్ట్స్ బారిన పడే ప్రమాదం ఉంది.మీరు ఇదివరకే ఇటువంటి ప్రొడక్ట్స్ ని వాడి ఫలితం లభించక చింతిస్తున్నారా? అయితే, ఈ ఆర్టికల్ మీ కోసమే. ఈ రోజు బోల్డ్ స్కై లో చర్మాన్ని ప్రకాశవంతంగా మార్చే సమర్థవంతమైన వెజిటబుల్ ఫేస్ ప్యాక్స్ గురించి వివరాలను సేకరించాము.పొటాటో, సెలరీ, కేరట్, వంకాయ వంటి కొన్ని వెజిటబుల్స్ లో చర్మానికి తగిన పోషణనిచ్చే పోషకవిలువలు అనేకం. ఇవన్నీ, నిస్తేజంగా మారిన మీ చర్మాన్ని ప్రకాశవంతంగా మార్చడంలో తమదైన పాత్ర పోషిస్తాయి. తద్వారా, మీ చర్మం మరింత కాంతివంతంగా అలాగే అత్యంత ప్రకాశవంతంగా మారుతుంది.చర్మాన్ని ప్రకాశవంతంగా మార్చే హోంమేడ్ వెజిటబుల్ ఫేస్ ప్యాక్స్ 1. పొటాటో ఫేస్ ప్యాక్పొటాటో ని స్లైసెస్ గా కట్ చేసుకుని ఒక ఫోర్క్ తో మ్యాష్ చేసుకోండి.ఇప్పుడు పొటాటో పేస్ట్ లో రెండు టీస్పూన్ల పెరుగుని కలిపి ఈ మిశ్రమాన్ని ముఖంపై సున్నితంగా అప్లై చేయండి.పది నుంచి పదిహేను నిమిషాల తరువాత గోరువెచ్చటి నీటితో మీ ముఖాన్ని శుభ్రపరుచుకోండి.వారానికి రెండు సార్లు ఈ విధంగా మీ చర్మాన్ని సంరక్షించుకుంటే మీరు కోల్పోయిన నిగారింపుని త్వరగా తిరిగి పొందుతారు. 2. కేరట్ ఫేస్ ప్యాక్రెండు టీస్పూన్ల కేరట్ జ్యూస్ లో ఒక టేబుల్ స్పూన్ తేనెను కపండి.ఇలా తయారైన మిశ్రమాన్ని ఫేస్ ప్యాక్ లా అప్లై చేసుకోండి. 20 నిమిషాల వరకు ఈ ఫేస్ ప్యాక్ ని అలాగే ఉంచండి.పది నుంచి పదిహేను నిమిషాల తరువాత గోరువెచ్చటి నీటితో ఈ ఫేస్ ప్యాక్ ను తొలగించండి.ఈ సమర్థవంతమైన వెజిటబుల్ ఫేస్ ప్యాక్ ను వారానికి ఒకసారి వాడినట్లైతే మీ చర్మం ప్రకాశవంతంగా మారుతుంది. 3. వంకాయ ఫేస్ ప్యాక్వంకాయ స్లైస్ ను తీసుకుని ఫోర్క్ తో మ్యాష్ చేసుకోండి.ఈ పేస్ట్ లో ఒక టేబుల్ స్పూన్ అలోవెరా జెల్ ను కలపండి.ఈ మిశ్రమాన్ని మీ ముఖంపై సున్నితంగా అప్లై చేసుకోండి. పదినిమిషాల వరకు ఈ మిశ్రమాన్ని కదపవద్దు.ఆ తరువాత, తేలికపాటి క్లీన్సర్ తో అలాగే గోరువెచ్చటి నీటితో మీ ముఖాన్ని శుభ్రపరుచుకోండి.నెలలో రెండుసార్లు, ఈ వెజిటబుల్ ఫేస్ ప్యాక్ ను అప్లై చేసుకోవడం ద్వారా కాంతివంతమైన చర్మాన్ని పొందవచ్చు. 4. బీట్ రూట్ ఫేస్ ప్యాక్బీట్ రూట్ ని సన్నటి స్లైస్ గా తరిగి ఒక ఫోర్క్ తో మ్యాష్ చేసుకోండి.ఇలా తయారైన మిశ్రమాన్ని ముఖంపై అప్లై చేసి ఇరవై నిమిషాల వరకు అలాగే ఉంచండి.ఇప్పుడు, గోరువెచ్చటి నీటితో చర్మాన్ని కడగండి.నెలలో మూడు సార్లు ఈ విధంగా చర్మానికి సంరక్షణని అందించడం ద్వారా మెరిసే చర్మాన్ని పొందవచ్చు. 5. గ్రీన్ పీస్ ఫేస్ ప్యాక్ఆరేడు గ్రీన్ పీస్ ను మ్యాష్ చేసి ఆ పేస్ట్ లో ఒక టీస్పూన్ నిమ్మరసాన్ని అలాగే అర టీస్పూన్ కొబ్బరి నూనెను కలపండి.ఇప్పుడు ఈ మిశ్రమాన్ని మీ ముఖంపై అలాగే మెడపై అప్లై చేయండి.ఈ ప్యాక్ ని మీ చర్మంపై పదిహేను నిమిషాల వరకు ఉండనివ్వండి.ఇప్పుడు, తేలికపాటి క్లీన్సర్ తో అలాగే గోరువెచ్చటి నీటితో ముఖాన్ని శుభ్రంగా కడగండి.నెలలో ఒకసారి ఈ ప్యాక్ ను అప్లై చేస్తే చర్మంలో తాజాదనం ఉట్టిపడుతుంది. 6. క్యాబేజ్ ఫేస్ ప్యాక్రెండు మూడు క్యాబేజ్ ఆకులను బ్లెండర్ లో గ్రైండ్ చేయండి.ఇప్పుడు, ఈ మిశ్రమంలో ఒక టీస్పూన్ తీపిలేని గ్రీన్ టీ ని జోడించండి.ఈ మిశ్రమాన్ని ముఖంపై అప్లై చేయండి.పది నుంచి పదిహేను నిమిషాల వరకు ఈ మిశ్రమాన్ని కదపవద్దు. ఆ తరువాత గోరువెచ్చటి నీటితో ఈ ప్యాక్ ను ముఖంపై నుంచి తొలగించండి.నెలలో ఒక్కసారి ఈ ఫేస్ ప్యాక్ ను అప్లై చేయడం ద్వారా కాంతివంతమైన చర్మాన్ని పొందవచ్చు. 7. సెలెరీ ఫేస్ ప్యాక్సెలెరీలను మెత్తగా నూరుకుని అందులో ఒక టీస్పూన్ ఆల్మండ్ ఆయిల్ ను అలాగే రెండు టీస్పూన్ల రోజ్ వాటర్ ను కలపండి.ఈ మిశ్రమాన్ని ముఖంపై అలాగే మెడపై అప్లై చేసుకోండి.ఇప్పుడు కొద్ది నిమిషాల పాటు మసాజ్ చేయండి. ఆ తరువాత పది నిమిషాల వరకు ఈ మిశ్రమాన్ని కదపకండి.కాసేపటి తరువాత గోరువెచ్చటి నీటితో మీ చర్మాన్ని శుభ్రపరుచుకోండి.నెలకొకసారి ఈ అద్భుతమైన ఫేస్ ప్యాక్ ను అప్లై చేయడం ద్వారా తాజాదనం ఉట్టిపడే చర్మాన్ని పొందవచ్చు.


# కార్న్ సిల్క్ వల్ల కలిగే 10 అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు

హైదరాబాద్ , (ఎ.ఎం.ఎస్): మీరు మొక్కజొన్న కండెలు కొన్న తరువాత వాటి చివర ఉన్న ఫైబర్ తో కూడిన సిల్క్ పోగులాంటి దాన్ని తీసేస్తారా? ఈ ఆర్టికల్ చదివిన తరువాత మీరు అలా చేయరు. మీరు చుట్టూ ఆకుపచ్చ కవర్ తో కప్పి ఉన్న మొక్కజొన్న కండె ను తీసుకున్నపుడు, డానికి చుట్టూ సిల్క్ పోగుల లాంటి పొరలు ఉంటాయి. ఈ సిల్క్ పోగులనే కార్న్ సిల్క్ అంటారు.కార్న్ సిల్క్ స్టిగ్మాస్టెరోల్, సైటోస్టెరోల్ ను కలిగి ఉంటాయి, ఇవి అధిక రక్తపోటును, గుండె జబ్బులను ప్రభావవంతంగా నివారిస్తాయి. ఇది ప్లాంట్ ఆసిడ్లను కూడా కలిగి ఉండడం వల్ల నోరు, చర్మ పరిస్థితులను మెరుగుపరుస్తాయి. కార్న్ సిల్క్ మీ శరీరంలో గ్లూకోస్ స్థాయిలను క్రమబద్ధీకరిస్తుంది.మీరు కార్న్ సిల్క్ ని తాజాగా, వేపుడు రూపంలో కూడా తీసుకోవచ్చు, ఇది అనేకరకాల వ్యాధులకు ఔషధంగా ఉపయోగపడుతుంది కూడా.దీన్ని బ్లాడర్ ఇన్ఫెక్షన్లు, మూత్రవ్యవస్థలో మంటకి, కిడ్నీ లో రాళ్ళకి, మధుమేహం, గుండె కొట్టుకోవడం స్థంభించినపుడు, అధిక రక్తపోటు, అలసట కి ఉపయోగిస్తారు.కార్న్ సిల్క్ వల్ల కలిగే 10 అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాల గురించి మరిన్ని విషయాలను చదివి తెలుసుకోండి. 1. చక్కర వ్యాధిని తగ్గిస్తుందిఅధిక రక్తపోటు ఉన్నవారికి కార్న్ సిల్క్ చాలా మంచిది, ఇది శరీరంలో ఇన్సులిన్ స్థాయిని పెంచడం ద్వారా బ్లడ్ షుగర్ స్థాయిని తగ్గించడానికి సహాయపడుతుంది. ఇది మధుమేహం, గుండె కొట్టుకోవడం స్థభించినపుడు, అధిక కొలెస్ట్రాల్ మొదలైన వాటికి అద్భుతమైన చికిత్సగా కూడా పనిచేస్తుంది. 2. విటమిన్ అ ని అందిస్తుందివిటమిన్ అ తో నిండిన కార్న్ సిల్క్ శక్తివంతమైన యాంటీ-ఆక్సిడెంట్లను కలిగి ఉండి, కార్డియో వాస్క్యులార్ డిసీజ్ లు నిరోధించడానికి సహాయపడుతుంది. కార్న్ సిల్క్, శరీరంలో ముఖ్యమైన అవయవాల సరైన పనితీరుకు ముఖ్యమైన రక్త ప్రసరణను అందిస్తుంది. 3. కీళ్ళవాతాన్ని తగ్గిస్తుందిరక్తంలో యూరిక్ ఆసిడ్ అధిక స్థాయిలో ఉన్న వారికి ఇన్ఫ్లమేటరీ ఆర్థరైటిస్ పెరగడమే ఒక కీళ్ళవాతం, దీనివల్ల విపరీతమైన జాయింట్ పెయిన్స్ వస్తాయి. కీళ్ళవాతంతో అనుసంధానించా బడిన కార్న్ సిల్క్ నొప్పిని తగ్గిస్తుందని అంటారు. ఈ నొప్పిని తగ్గించుకోడానికి మీరు రోజుకు రెండుసార్లు కార్న్ సిల్క్ డ్రింక్ ను తీసుకోండి. 4. కిడ్నీ సమస్యలలో సహాయపడుతుందికిడ్నీ సమస్యలకు చికిత్సగా ఉపయోగించే కార్న్ సిల్క్ టీ గృహ వైద్యం. ఇది కిడ్నీలు, యూరినరీ ట్రాక్ ఇన్ఫెక్షన్, బ్లాడర్ ఇన్ఫెక్షన్, మూత్ర వ్యవస్థలో మంట, కిడ్నీ రాళ్ళకు చెందిన సమస్యలకు అద్భుతమైన చికిత్సగా పనిచేస్తుంది. 5. అరుగుదలను పెంచుతుందికార్న్ సిల్క్ అరుగుదలను పెంచడంలో, జీర్ణకోస సమస్య చికిత్సకు సహాయపడుతుంది. కార్న్ సిల్క్ కాలేయం ద్వారా పైత్య ఊటను ప్రేరేపిస్తుందని పరిశోధనలు చెప్పాయి. ఈ బైల్ పిత్తాశయంలో నిల్వ చేయబడి సరైన జీర్ణక్రియకు దారితీస్తుంది. 6. రక్తస్రావాన్ని నియంత్రిస్తుందికార్న్ సిల్క్ విటమిన్ ఐ తో నిండి ఉంటుంది, ఈ విటమిన్ రక్తస్రావాన్ని నియంత్రించడానికి, ముఖ్యంగా గర్భిణీ స్త్రీ విషయంలో ఇది చాలా ముఖ్యం. తెగిన లేదా దెబ్బ వల్ల వచ్చే రక్తస్రావాన్ని తగ్గించడానికి మీరు కార్న్ సిల్క్ టీ ని తాగవచ్చు. 7. తలనొప్పి నుండి ఉపశమనంకార్న్ సిల్క్ లో దీర్ఘకాలిక తలనొప్పిలను తగ్గించడానికి సహాయపడే యాంటీ-ఇన్ఫ్లమేటరీ, అనల్జెసిక్ లక్షణాలు ఉంటాయి. కార్న్ సిల్క్ టీ తాగితే ఒత్తిడి, ఆదుర్దా తగ్గి, రక్త ప్రసరణ మెరుగుపడుతుంది, మీ భుజాలు, మెడ, దవడలలో ఉన్న గట్టితనాన్ని తగ్గిస్తుంది. 8. పోషకాలను అందిస్తుందికార్న్ సిల్క్ బీటా కెరోటిన్, రిబోఫ్లెవిన్, మెంతాల్, థైమోల్, సేలేనియం, నియాసిన్,



ఇతర ముఖ్య పోషకాలకు మంచి దారి. ఈ పోషకాలు అన్ని మొక్కల పదార్థాలలో అందుబాటులో ఉండవు, ఇవి మీ ఆరోగ్యానికి ఎక్కువ ప్రయోజనాన్ని కలిగిస్తాయి. 9. బరువు తగ్గడానికి సహాయపడుతుందికార్న్ సిల్క్ లో క్యాలరీలు తక్కువగా ఉంటాయి, కాబట్టి బరువు తగ్గడం చాలా తేలిక. ఈ కార్న్ సిల్క్ టీ తాగితే కడుపు నిండుగా ఉండడం, మీ జీవక్రియ మెరుగుపడడం, మంట నియంత్రణ, వ్యర్థ ఉత్పత్తుల తొలగింపు సులభతరం అవుతుంది. 10. కాలిన, దద్దుర్లకు చికిత్సకార్న్ సిల్క్ దద్దుర్లు, బాయిల్స్, దురదల నుండి ఉపశమనం, దోమలు కుట్టడం వల్ల వచ్చే నొప్పి, గీరడం, చిన్న చిన్న కోతలు వంటి చర్మ సమస్యలకు చికిత్స గా కూడా పనిచేస్తుంది. కార్న్ సిల్క్ యాంటీ-బాక్టీరియల్, యాంటీ సెప్టిక్ లక్షణాలను కలిగి ఉండడం వల్ల ఇన్ఫెక్షన్లను నిరోధించడంలో కూడా సహాయపడుతుంది.కార్న్ సిల్క్ ని నేరుగా తీసుకోవడానికి ఎటువంటి ;మార్గం లేదు, కార్న్ సిల్క్ ని మీరు టీ రూపంలో మాత్రమే తీసుకోవచ్చు.

# ఒత్తైన జుట్టు కోసం మేటి సుగంధ ద్రవ్య నూనెల మిశ్రమాలు




హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): జుట్టును స్టైల్ చేసే పరికరాలను ఎక్కువ వాడటం వలన మీ జుట్టు పల్చగా, విరిగిపోయినట్టు అయిపోతుంది. ఇలాంటి జుట్టు అనారోగ్యంగా, చూడటానికి కూడా అంత బాగోదు.ఈ జుట్టు సమస్య ఈ రోజుల్లో చాలా సాధారణం అయిపోయింది. ఈ సమస్యను ఎదుర్కోటానికి, కొన్ని వస్తువులు మాత్రమే అద్భుతమైన ప్రభావం చూపిస్తాయి. అందులో సుగంధ ద్రవ్య నూనెలు ఉన్నాయి.ఇవి జుట్టును వత్తుగా మారుస్తాయి.అందాల ప్రపంచంలో జుట్టు సంరక్షణ ఉత్పత్తులలో సుగంధ నూనెలు ఈ మధ్య బాగా హల్ చల్ చేస్తున్నాయి. జుట్టుకి లాభాన్నిచ్చే పోషకాలతో పాటు, కొన్ని సుగంధ నూనెలైతే జుట్టును వత్తుగా కూడా మారుస్తాయి.నిజానికి, ఇలాంటి సుగంధ నూనెలను ఇతర వస్తువులతో కలిపి వాడినప్పుడు వాటి ప్రభావం మరింత పెరుగుతుంది. అందుకని ఈ రోజు బోల్డ్ స్కైలో అలాంటి సుగంధ నూనెల మిశ్రమాలను మీ వత్తైన ,కాంతివంతమైన జుట్టుకోసం మేం తీసుకొచ్చాం. చదవండి.మీకు కావలసినవి ;4-5 చుక్కల లావెండర్ సుగంధ నూనె1 చెంచా ఆముదపు నూనెఎలా వాడాలిఃజుట్టుకి పోషణనిచ్చే ఈ మిశ్రమం తయారీకి,ఒక బౌల్ తీసుకుని పైన చెప్పిన రెండు వస్తువులను వేయండి. బాగా కలిపి మిశ్రమాన్ని తయారుచేయండి.దీన్ని మీ జుట్టు కుదుళ్ళకి పట్టించి 15నిమిషాలు ఉండనివ్వండి. గోరువెచ్చని నీరుతో,మామూలు షాంపూతో తలస్నానం చేయండి. వారానికి ఒకసారి ఇలా చేసి జుట్టు వత్తులో తేడాలు మీరే చూడండి.మీకు కావాల్సినవి;4-5చుక్కల జొజుబా సుగంధ నూనె1చెంచా ఆలివ్ నూనెఎలా వాడాలిఃఒక బౌల్ తీసుకుని పైన చెప్పిన రెండు వస్తువులను వేయండి. బాగా కలిపి మిశ్రమాన్ని తయారుచేయండి.దీన్ని మీ జుట్టు కుదుళ్ళకి పట్టించి 15నిమిషాలు ఉండనివ్వండి. గోరువెచ్చని నీరుతో తలస్నానం చేయండి. వారానికి రెండుసార్లు ఇలా చేసి జుట్టు వత్తులో తేడాలు మీరే చూడండి.మీకు కావాలసినవి;5-6చుక్కల కేదార్ వుడ్ సుగంధ నూనె1చెంచా కొబ్బరినూనెఎలా వాడాలిఃసింపుల్ గా రెండు వస్తువులను నురగ వచ్చేలాగా కలిపి ఆ మిశ్రమాన్ని తలకి పట్టించండి. 10 నిమిషాల పాటు అలానే ఉంచి మామూలు షాంపూతో తలస్నానం చేయండి. దీన్ని వారానికి రెండుసార్లుాటించి వత్తైన కాంతివంతమైన జుట్టును పొందండి.మీకు కావాల్సినవి;3-4 చుక్కల పెప్పర్ మింట్ సుగంధ నూనె2 చెంచాల బాదం నూనెఎలా వాడాలిఃఒక బౌల్ తీసుకుని పైన చెప్పిన వస్తువులను వేయండి. బాగా కలిపి మిశ్రమాన్ని తయారుచేయండి.దీన్ని మీ జుట్టు కుదుళ్ళకి పట్టించి 10-15నిమిషాలు ఉండనివ్వండి. గోరువెచ్చని నీరుతో తలస్నానం చేయండి. నెలకి మూడుసార్లు ఇలా చేసి జుట్టు వత్తులో తేడాలు మీరే చూడండి.మీకు కావాలసినవిః6-7చుక్కల టీ ట్రీ సుగంధ నూనె2-3 చెంచాల ఆలోవెరా జెల్1చెంచా రోజ్ వాటర్ఎలా వాడాలిఃపైన చెప్పిన వస్తువులను కలిపి ఆ మిశ్రమాన్ని తయారుచేసి జుట్టుకి పట్టించండి. 15-20నిమిషాలు అలానే ఎండనిచ్చి గోరువెచ్చని నీరుతో ,షాంపూతో తలస్నానం చేయండి. ఇది నెలకి రెండుసార్లు పాటించి మీ జుట్టుకోసం మంచి ఫలితాలను పొందండి.మీకు కావాల్సినవిః5చుక్కల థైమ్ సుగంధ నూనె1చెంచా విటమిన్ ఇ నూనెఎలా వాడాలిఃపైన చెప్పిన వస్తువులను కలిపి ఆ మిశ్రమాన్ని జుట్టుకి పట్టించండి. 15-20నిమిషాలు అలానే ఎండనిచ్చి గోరువెచ్చని నీరుతో తలస్నానం చేయండి. ఇది నెలకి ఒకసారి పాటించి మీ జుట్టుకోసం మంచి ఫలితాలను పొందండి.మీకు కావాల్సినవిః5చుక్కల రోస్ మేరీ సుగంధ నూనె1 తెల్లసొన1చెంచా నిమ్మరసంఎలా వాడాలిఃపైన చెప్పిన వస్తువులను కలిపి ఆ మిశ్రమాన్ని జుట్టుకి పట్టించండి. 15-20నిమిషాలు అలానే ఉంచి తలస్నానం చేయండి. ఇది నెలకి రెండుసార్లు పాటించి వత్తైన జుట్టు పొందండి.

## బాదుషా రెసిపీ: ఇంట్లోనే బాదుషా తయారుచేసుకునే విధానం!




హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): సాధారణంగా పండుగ ఉత్సవాలు అనగానే మనందరికీ వెంటనే గుర్తొచ్చేవి పిండివంటకాలు అందులోనూ యమ్మీ యమ్మీ స్వీట్స్. మన భారతీయులందరూ ప్రత్యేకంగా మరియు తప్పకుండా తయారుచేసుకునే సాంప్రదాయ వంటకం బాదుషా. ఉత్తర భారతదేశంలో ఈ బాదుషా నే బాలుషాహి అని పిలుస్తారు.ఈ బాదాషా మైదా పిండి, పెరుగు, నెయ్యి మరియు చిటికెడు బేకింగ్ సోడా వంటి పిండివంటకాలతో తయారుచేస్తారు. ఈ పిండి ని ముందుగా ముద్దగా గుండ్రని ఆకారంలో తయారుచేసుకొని నూనెలో వేయించాల్సి ఉంటుంది. ఆ తరువాత చక్కర పాకులో కాసేపు ఉంచి తీసేయాలి.అంతేకాక, మైసూర్ పాక్, ఓబ్బాట్టు, 7 కప్పుల బర్ఫీ, జలేబి వంటి తీపి వంటకాల తయారీ విధానం తెలుసుకోండి.బాదుషా లేదా బాలుషాహి బయట క్రిస్పీ గా మరియు లోపల మెత్తగా వుంటూ నోట్లో పెట్టుకోగానే మెల్లగా కరిగిపోతుంది. పిండివంటకంతో తయారుచేసి నూనెలో వేయించిన మరియు బయట చక్కెర పాకులో ముంచిన బయటి భాగం మీ నోటి ని తియ్యగా చేస్తుంది.బాదుషా ని తయారుచేయడం చాలా చాలా సులభం. ఇక్కడ అన్ని పదార్థాలను సరైన క్వాంటిటీ లో కలపడం కాస్త కష్టతరమైన పని. ఒక క్రిస్ప్ మరియు మెత్తటి బాదుషా ని పొందడానికి, సరైన భాగంలో కలపడం ఖచ్చితంగా తెలుసుండాలి. అలాగని తెలిసిఉంటే ఈ రెసిపీ ని చేయడానికి చెఫ్ లు అయుండాల్సిన పనిలేదు.సో, మీరు ఈ వంటకాన్ని మీఇంట్లోనే ప్రయత్నిచాలనుకుంటున్నారా? అయితే మీకోసమే సిద్ధం చేసిన ఈ క్రింది వీడియోని చూసి తెలుసుకోండి. మరియు స్టెప్ బై స్టెప్ తయారీ విధానాన్ని అనుసరించండి.బాదుషా వీడియో రెసిపీ బాదుషాస్టెప్ బై స్టెప్- బాదుషా ని తయారుచేయడం ఎలా1. ఒక గిన్నెలో కాస్త నెయ్యిని తీసుకోండి. 2. దానికి పెరుగు జోడించండి. 3. బేకింగ్ సోడా, ఉప్పు కలపాలి. 4. పై మిశ్రమాలన్నింటిని బాగా కలపండి. 5. ఇప్పుడు మైదాని ఒక కప్పు వేసి బాగా కలపాలి. 6. ఈ మిశ్రమం మొత్తం మెత్తగా చేతికి అంటుకోకుండా ఉండేంతవరకు దానిని బాగా కలపండి. 7. ఇప్పుడు అందులోనుండి కొంత భాగాన్ని తీసుకొని మీ అరచేతుల సహాయం తో పిండిని గుండ్రంగా చేయండి. 8. ఇప్పుడు ఒక టూత్పిక్ వుపయోగించి మరియు మధ్యలో ఒక చిన్న రంధ్రం చేయండి. 9. దానిని పాన్ లో ఆయిల్ లో ఫ్రై చేయండి. 10. ఇదే విధంగా మరికొన్ని ముక్కలను ఆయిల్ లో ఒక దాని తర్వాత ఒకటి అంటుకోకుండా వేయండి. 11. వాటిని తక్కువ మంట మీద వేడి చేయండి. 12. మరొక వైపు కూడా ఉడికించడానికి తిప్పుతూ ఉండాలి. 13. రెండు వైపులా బంగారు గోధుమ రంగు మారిపోయేంత వరకు వేయించాలి. 14. గోధుమ వర్ణంలోకి మారాక వాటిని బయటకి తీసి ఒక ప్లేట్ లోకి తీసుకొని చల్లబరచండి. 15. ఇంతలో, మరొక పాన్ లో, చక్కెర ను తీసుకోండి. 16. దానికి తగినంత నీటిని కలపండి. 17. చక్కెర కరగడానికి మరియు సిరప్ వేడి అవడానికి సుమారు 2 నిముషాలు ఉండనివ్వండి. 18. తరువాత పాకం చిక్కబడ్డాక స్టవ్ ని ఆపేయండి. 19. ఇప్పుడు చక్కెర సిరప్లో ఫ్రై చేసుకున్న వాటిని కలపండి. 20. దీనిని 10-15 నిమిషాలు నానబెట్టండి. 21. బాగా మెత్తబడిన తరువాత సిరప్ నుండి ముక్కలను ఒక ప్లేట్ లోకి తీసుకొని చల్లబరచండి. 22. షుగర్ సిరప్ అంతా ఆవిరి అయిన తర్వాత, బాదుషా రెడీ అయిన

## సంక్రాంతి స్పెషల్ : నేతి అప్పాలు



హైదరాబాద్ , (ఎ.ఎం.ఎస్): సంక్రాంతి పండగ వచ్చేస్తోంది. సంక్రాంతికి చక్కెర పొంగలి, పాయసం, గారెలు వంటి పదార్థాలు తయారుచేస్తుంటాం. అలాగే ఈ పండుగకు నేతితో అప్పాలు ఎలా చేయాలో ట్రై చేసి చూద్దాం.కావలసిన పదార్థాలుపచ్చిబియ్యం - రెండు కప్పులుబెల్లం పొడి - రెండు కప్పులుఏలకుల పొడి - ఒక టేబుల్ స్పూన్అరటి పండ్ల గుజ్జు - ఒక కప్పుగోధుమ పిండి- రెండు టీ స్పూన్లునెయ్యి - అర కప్పుతయారీ విధానం :పచ్చిబియ్యాన్ని గంట పాటు నాన బెట్టి శుభ్రం చేసి జారుగా రుబ్బాలి. ఈ పిండిలో బెల్లం, ఏలకుల పొడి, అరటిపండు గుజ్జు, గోధుమ పిండిని చేర్చి రుబ్బుకోవాలి. ఈ పిండిని రెండు లేదా మూడు గంటల పాటు పక్కనబెట్టాలి. అప్పాలు చేసే బాణలి వేడయ్యాక నెయ్యి పోసి.. సన్నని సెగపై అప్పాలను కాల్చుకోవాలి. అంతే నేతి అప్పాలు రెడీ.

## రాగుల ఇడ్లీ

కావలసిన పదార్థాలుఇడ్లీ పిండి - 2 కప్పులు, రాగి పిండి - అర కప్పు, వేడి నీళ్లు - పావు కప్పు, ఉప్పు - తగినంతనూనె - సరిపడా.తయారీ విధానంనీళ్లు వేడి చేసి రాగి పిండి వేసి చిక్కటి పేస్ట్లా కలపాలి. ఈ పేస్ట్ను ఇడ్లీ పిండిలో వేసి కలపాలి. 15 నుంచి 20 నిమిషాలు పక్కనుంచితే పిండి నీళ్లను పీల్చుకుంటుంది. తర్వాత ఇడ్లీ ప్లేట్లకు నూనె రాసి పిండితో నింపాలి. ఇలా అన్ని ప్లేట్లు నింపుకున్న తర్వాత ఇడ్లీ కుక్కర్లో నీళ్లు పోసి మరిగించాలి. తర్వాత కుక్కర్లో ఇడ్లీ ప్లేట్లూ ఉంచి, ఆవిరి మీద 10 నిమిషాల పాటు ఉడికించాలి. సాంబారు లేదా కొబ్బరి చట్నీతో వేడిగా వడ్డించాలి.

